www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 58 సోమవారం, జూలై 13, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## పవన్‌కల్యాణ్‌కు శస్త్ర చికిత్స.. పరామర్శించిన చంద్రబాబు



**అమరావతి, జూలై 12:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను సీఎం చంద్రబాబు నాయుడు ముంబాయిలో పరామర్శించారు. భుజం నొప్పితో బాధపడుతున్న పవన్‌కల్యాణ్ శనివారం ముంబాయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్

మిగతా2లో...

## విజయవాడలో ఏడు ప్రయివేట్ ట్రావెల్స్ బస్సులు అగ్నికి ఆహుతి



**హైదరాబాద్ , జూలై 12:**నగరంలోని ఆటోనగర్‌లో ఆదివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఏడు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. మరమ్మతుల కోసం

మిగతా2లో...

## క్షిపణుల తయారీలో ప్రైవేట్ సంస్థలు

- కేంద్రంలోని మోడీ సర్కారు పన్నాగాలు
- తొలి దశలో అస్త్ర మార్క్-2 క్షిపణులు !
- ఉత్పత్తి లక్ష్యాల భారం పేరిట బీడీఎల్ నిర్వీర్యం
- రక్షణ ఉత్పత్తుల డిమాండ్ పెరగడంతో కొత్త వ్యూహమంటూ అడ్డదారి
- బరిలో ఐకామ్, అదానీ, ఫోర్జ్, టాటా, మహీంద్రా
- మున్ముందుకీ దేశభద్రతకు ముప్పే : రక్షణశాఖ మాజీ సైన్యాధిపతులు



2లో

# కొత్త ఓటర్లకు మరో పరీక్ష

### - తల్లిదండ్రుల సర్ వివరాలు కోరుతున్న ఈసీ ఆన్‌లైన్ పోర్టల్

- నిబంధనలు మార్చకుండానే ఫారం -6లో కొత్త షరతులు
- కేంద్ర అధికారిక నోటిఫికేషన్ లేకుండానే మార్పులు
- రాష్ట్రాలను బట్టి ఫారాల్లో మార్పులు చేస్తున్నారని సందేహాలు
- పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న మాజీ ఎన్నికల అధికారులు



2లో



## కన్నీటి వీడ్కోలు

### మైసూరులో అధికారిక లాంఛనాలతో
### జానకమ్మ అంత్యక్రియలు పూర్తి
### అంతిమయాత్రలో భారీగా పాల్గొన్న అభిమానులు

**మైసూరు, జూలై 12:** గానకోకిల ఎస్. జానకి అంత్యక్రియలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. కర్నా టక ప్రభుత్వం జానకమ్మ అంత్యక్రియలను మైసూరులో అధికారిక లాంఛనాలతో జరిపించింది. ఆమె అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు. జానకమ్మ కోరిక మేరకు కణియనహుండి ఫామ్‌హౌస్‌లో కుటుంబ సభ్యులు దహన సంస్కారాలు జరిపించారు. అభిమాని ఫామ్ హౌస్ లో అంత్యక్రియలు హెచ్.డి. కోటే తాలూకాలోని కనియనహుండి గ్రామంలో ఉన్న ఒక వ్యవసాయ క్షేత్రంలో సాయంత్రం జానకి అంత్యక్రియలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ

మిగతా2లో...

## బీఆర్ఎస్ దెబ్బతో సర్కార్ గోదారి బాట..

- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పరుగులు పెట్టిస్తున్న కేటీఆర్
- నేడు దేవాదులకు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్
- నీటి విడుదలపై ప్రశ్నిస్తుండటంతో సర్కార్ ఉక్కిరిబిక్కిరి



**వరంగల్, జూలై 12:** బీఆర్ఎస్ దెబ్బతో కాంగ్రెస్ ప్ర భుత్వం దిగొచ్చింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నెల 5న కన్నెపల్లిలో పర్యటించడం, గోదావరిలో నీళు న్నప్పటికీ రేవంత్‌రెడ్డి సర్కార్ ఉద్దేశపూర్వకంగానే దిగువకు విడిచిపెడుతున్నదనే విషయాన్ని కుండ బద్ధలు కొట్టినట్టు వెల్లడించడంతో ప్రభుత్వ పెద్దలు ఎట్టకేలకు గోదారి బాట పట్టారు. కానీ, కన్నెపల్లికి వెళ్లి గోదావరిని పరిశీలిస్తే తమ సర్కార్ నవ్వుల పాలవుతుందన్న భయంతో సోమవారం దేవాదుల ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించనున్నారు. ఐదు నెలల క్రితం బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు దేవాదుల ప్రాజెక్టులో భాగమైన దేవన్నపేట పంప్‌హౌస్‌ను పరిశీలించినప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇదేవిధం గా వ్యవహరించింది. వరిరైతులను ఆదుకునేందుకు వెంటనే దేవాదుల పంపులను ఆన్ చేయాలని ఆ పర్యటన సందర్భంగా హరీశ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడంతో మరుసటి రోజు తెల్లారే

మిగతా2లో...

## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధణలో ప్రభుత్వం విఫలం: బిజెపి చీఫ్



**హైదరాబాద్, జూలై 12:** కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన ఆదివారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ప్రభుత్వ చేతగానితనం వల్లే ఉత్తర తెలంగాణకు సాగు, తాగు నీరు అందడం

మిగతా2లో...



## ఆర్ అండ్ బీ దేశంలోనే నెంబర్ వన్


### గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత : రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
### హ్యామ్ (హెచ్ఏఎం) పథకం బీటీ రోడ్ల నిర్మాణం, నార్కట్‌పల్లి -మునుగోడు రైల్వే ఓవర్‌బ్రిడ్జి పనులకు శంకుస్థాపన

**యాదగిరిగుట్ట, జూలై 12:** రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖను అన్ని రంగాల్లో నెంబర్‌వన్ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తానని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం యాద్రాది భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి వద్ద సుమారు రూ.358 కోట్లతో హ్యామ్ (హెచ్ ఏఎం) పథకం కింద చేపట్టనున్న పలు బీటీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అంతకుముందు రాయగిరి నుంచి వంగపల్లి గ్రామం వరకు దాదాపు వెయ్యి కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే, నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లిలో

మిగతా2లో...

## పట్టిసీమకు నీళ్లు వదిలేందుకే మేడిగడ్డపై కుట్ర

- గురువు చంద్రబాబుకు రేవంత్ రెడ్డి గురుదక్షిణ
- ఇగో పక్కన పెట్టి తెలంగాణ రైతులను ఆదుకోండి
- ఎన్టీపీసీతో పాటు హైదరాబాద్‌కు తాగునీటి కష్టాలు తప్పవు : మాజీ మంత్రి హరీశ్‌రావు హెచ్చరిక



**హైదరాబాద్, జూలై 12:** పట్టిసీమకు నీళ్లు వదిలేందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత రెండేండ్లుగా మేడిగడ్డకు మరమ్మత్తు చేయకుండా తాత్సారం చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోటార్లు బంద్ పెట్టి, నీళ్లను కిందకు వదిలేస్తూ ఆంధ్రా ఆయకట్టుకు మేలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎల్‌నినో కరువు పరిస్థితుల్లో ప్రతి నీటి చుక్కా ముఖ్యమని నిపుణులు చెబుతున్న మాటలను సీఎం ఖాతరు చేయడం లేదన్నారు. ప్రస్తుతం గోదావరిలో పారుతున్న 50 వేల క్యూసెక్కుల వరదను కన్నెపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల ద్వారా ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. దేవాదులలో 10 మోటార్లు ఉంటే 4 మాత్రమే నడుపుతూ.. 2,500 క్యూసెక్కులు ఎత్తాల్సిన చోట కేవలం 1,200 క్యూసెక్కులు మాత్రమే ఎత్తుతున్నారని ఆరోపించారు. ఫలితంగా వరంగల్, ధర్మసాగర్, పాలకుర్తిల్లో 75 శాతం చెరువులు ఎండిపోయాయని ఆందోళన

మిగతా2లో...

## విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్
- జగిత్యాలలో కేంద్రీయ విద్యాలయానికి భూమిపూజ



2లో

# కొత్త ఓటర్లకు మరో పరీక్ష

**న్యూఢిల్లీ,జూలై 12:** కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే వారి కోసం ఉపయోగించే ఫారం-6లో ఎన్నికల సంఘం (ఈసీ) కొర్రీ పెట్టింది. ఎలాంటి చట్టపరమైన సవరణలు లేకుండా, నిబంధనలను మార్చకుండా కొత్త డిక్లరేషన్‌ను చేర్చింది. ఆ ఫారంలో దరఖాస్తుదారుడితో పాటు వారి తల్లిదండ్రుల పేర్లు, 2002 ఓటర్ల జాబితాలో వారి పేర్లు ఉన్నాయా లేదా అనే వివరాలు భర్తీ చేయాలని కోరుతున్నది. అయితే ఈ మార్పునకు అవసరమైన చట్టబద్ధ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం అనుసరించలేదనే ఆరోపణలు వినిపిస్తున్నా యి. దీనిపై ఓ ఆంగ్ల దినపత్రిక ప్రధాన కథనాన్ని ప్రచురించింది. ఫారం -6 ను 18 ఏండ్లు పూర్తి చేసుకున్న వారు, భారత పౌరసత్వం పొందిన వారు, గతంలో ఓటరు జాబితా నుంచి పేరు తొలగించబడిన వారు మళ్లీ నమోదు చేసుకోవడానికి ఉపయోగిస్తారు. అయితే కొత్త ఓటర్లను ఆదిలోనే కట్టడి చేసే ప్రక్రియలో భాగంగా కేంద్రం ఆ దరఖాస్తులో కొత్త సమాచారాన్ని కోరుతోంది. కేంద్ర ఎన్నికల సంఘం తన 'ఈసీఐనెట్' ఆన్‌లైన్ పోర్టల్‌లో పారం-6 నింపే సమయంలో 'జె', 'కె' విభాగాల మధ్య కొత్త డిక్లరేషన్ భాగాన్ని చేర్చారు. ఇందులో దరఖాస్తుదారుడు.. 1.నా పేరు గత సర్ ఓటర్ల జాబితాలో ఉంది, 2. నా తండ్రి, తల్లి, తాత, అమ్మమ్మ పేరు గత సర్ జాబితాలో ఉంది. 3. నా పేరు గానీ, నా తల్లిదండ్రుల పేరు గాన్ గత సర్‌లో లేదు అంటూ ఈ మూడు ఎంపికల్లో ఒకదానిని తప్పనిసరిగా ఎంచుకోవాల్సి వస్తోంది. మొదటి రెండు ఎంపికల్లో ఏదైనా ఎంచుకుంటే.. సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గం, పోలింగ్ బూత్ నంబర్, సీరియల్ నంబర్ వంటి వివరాలను కూడా నమోదు చేయాలని పోర్టల్ కోరుతోంది. అయితే, ఈ వివరాలు లేకపోతే మూడో ఎంపికను మాత్రమే ఎంచుకునే అవకాశం ఉంది. కానీ అలా ఎంపిక చేస్తే తర్వాత ఏమవుతుందనే విషయంపై పోర్టల్ ఎలాంటి వివరణ లేదు.ఆన్‌లైన్ ఫారం-6లో ఈ కొత్త డిక్లరేషన్ కనిపిస్తున్నప్పటికీ... అదే పోర్టల్‌లో డౌన్‌లోడ్ చేసుకునే ప్రింటెడ్ ఫారం-6లో మాత్రం ఈ కొత్త భాగం లేకపోవడం గమనార్హం. ఈ కొత్త నిబంధన బీహార్, అసోం మినహా సర్ పూర్తయిన, ప్రస్తుతం కొనసాగుతున్న ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలన్నింటిలో కనిపిస్తున్నది. ఈ మార్పులు సర్ ప్రక్రియతో అనుసంధానమై ఉన్నాయి. గతేడాది నుంచి దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో (యూటీలు) జరిగిన సర్‌లో 5.58 కోట్ల మంది పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించబడిన విషయం తెలిసిందే. ఇందులో ఒక్క పశ్చిమ బెంగాల్‌లో 27 లక్షలకుపైగా ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయి. దీంతో వారి పిల్లల ఓటరు నమోదుపై కూడా ఆ ప్రభావం కనిపిస్తుంది. ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950లోని సెక్షన్-28 ప్రకారం ఓటరు నమోదు నిబంధనల్లో మార్పులు చేయడానికి కేంద్ర ప్రభుత్వమే అధికారిక గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలి. ఈసీతో సంప్రదించిన తర్వాత కేంద్ర న్యాయశాఖ ఈ మార్పులను ప్రకటించాల్సి ఉంటుంది. ఫారం-6 కూడా ఎన్నికల నమోదు నిబంధనలు, 1960 (రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్) కింద ఉన్న చట్టబద్ధ ఫారం.అందువల్ల అందులో మార్పులు చేయాలంటే కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయాల్సిందేనని ఎన్నికల సంఘం మాజీ అధికారులు చెబుతున్నారు. "చట్టంలో, నిబంధనల్లో సవరణ లేకుండా ఎన్నికల సంఘం స్వయంగా ఫారం-6లో మార్పులు చేయడానికి అధికారం లేదు. ఫారంలో ఎక్కడైనా ఒక కామా (,) కూడా ఈసీ తనంతట తాను జోడించలేదు" అని ఇద్దరు మాజీ సీనియర్ ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. దీనికి ఉదాహరణగా 2021లో ఆధార్ సంఖ్యను ఓటరు నమోదులో చేర్చేందుకు పార్లమెంట్ చట్ట సవరణ చేసిన తర్వాత, 2022 జూన్‌లో కేంద్ర న్యాయశాఖ అధికారిక నోటిఫికేషన్ ద్వారా ఫారం-6లో మార్పులు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తున్నారు.అయితే ప్రస్తుత మార్పులపై ఎన్నికల సంఘం నుంచి స్పందన రావాల్సి ఉంది. దీనిపై స్పందించేందుకు కేంద్ర న్యాయశాఖ కార్యదర్శి అందుబాటులోకి రాలేదు. ఈ పరిణామం నేపథ్యంలో చట్టబద్ధ సవరణలు లేకుండానే ఆన్‌లైన్ ఫారం-6లో కొత్త వివరాలు కోరడం రాజ్యాంగం, పరిపాలనా పరంగా సమంజసమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# బీఆర్‌ఎస్ దెబ్బతో సర్కార్ గోదారి బాట..

(మొదటి పేజీ తరువాయి)

(ఫిబ్రవరి 22న) సీఎం రేవంత్‌రెడ్డి ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని దేవాదులలో పర్యటించారు. నిలదీస్తే కానీ కదలరా?రైతుల కష్టాలను దూరం చేయాలని బీఆర్‌ఎస్ అడిగితే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం కదిలే పరిస్థితి లేదని జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. గోదావరి నీటి వినియోగ అంశమే ఇందుకు ఇందుకు తాజా నిదర్శనం. ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది తీవ్ర ప్రతికూల పరిస్థితులు ఏర్పడటంతో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నెల 5న జయశంకర్-భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధాన భాగమైన కన్నెపల్లి పంప్‌హస్ వద్ద గోదావరి నీటి లభ్యతను పరిశీలించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ రైతు వ్యతిరేక వైఖరిని కేటీఆర్ తూర్పారబట్టారు. దీంతో ఉక్కిరి బిక్కిరైన రేవంత్‌రెడ్డి.. స్వయంగా మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి, గోదావరిలో నీళ్లు ఉన్నాయని అనివార్యంగా ఒప్పుకోవాల్సి వచ్చింది. కానీ, మేడిగడ్డ బరాజ్ కుంగుబాటును సాకుగా చూపుతూ నీళ్లు ఎత్తిపోయబోమని తేల్చిచెప్పారు. దీంతో కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోయాలని కాళేశ్వరం పరీవాహక ప్రాంతంలోని రైతులతోపాటు రిటైర్డు ఇంజినీర్లు, తెలంగాణ మేధోసమాజం నుంచి ప్రభుత్వంపై ఒత్తిడి అధికమైంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ పెద్దలు గోదావరిని పరిశీలించేందుకు దేవాదులకు పయనమవుతున్నారు. **నాడు హరీశ్.. నేడు కేటీఆర్** రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి బీఆర్‌ఎస్ అడుగడుగునా ముచ్చెమటలు పట్టిస్తున్నది. గోదావరిలో నీరున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే రైతులకు సాగునీటి కష్టాలు తెచ్చిపెడుతున్నదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఫిబ్రవరి 21న దేవన్నపేట పంప్‌హౌస్‌ను పరిశీలించి దుయ్యబట్టడంతో ఆ మరుసటి రోజే సీఎం రేవంత్‌రెడ్డి గోదావరి తీరంలోని దేవాదుల ప్రాజెక్టు పనితీరుపై సమీక్ష నిర్వహించాల్సి వచ్చింది. ఇదేవిధంగా కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద దాదాపు 1 లక్ష క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నదని, అయినప్పటికీ సీఎం రేవంత్‌రెడ్డి తన గురువు కండ్లల్లో ఆనందం కోసమే గోదావరి నీటిని దిగువకు వదిలిపెడుతున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నెల 5న ధ్వజమెత్తారు. ఆ నీటిని ఎత్తిపోయకుంటే వేలాదిగా తరలివచ్చి కన్నెపల్లి పంపులను ఆన్ చేస్తామని అల్టిమేటం జారీచేయడంతో కాంగ్రెస్ సర్కార్ నష్టనివారణ చర్యలకు ఉపక్రమించింది. దీనిలో భాగంగానే సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి గోదావరి నీటిపారుదల, వరద ప్రవాహం, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లు, కన్నెపల్లి పంప్‌హౌస్ తదితర అంశాలపై నోరు విప్పారు. ఈ నేపథ్యంలో తక్షణ ఉపశమన చర్యగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీతక్క తదితరులు సోమవారం దేవాదుల వద్ద గోదావరి నీటి ప్రవాహాన్ని పరిశీలించనున్నారు.

# ఆర్ అండ్ బీ దేశంలోనే నెంబర్ వన్

(మొదటి పేజీ తరువాయి)

రూ.76 కోట్లతో నిర్మించనున్న నార్కట్‌పల్లి--మునుగోడు సేతుబంధు (సీఆర్‌ఐ) రైల్వే ఓవర్‌బ్రిడ్జి (ఆర్‌ఓబీ) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ.. మెరుగైన రహదారులు, వంతెనలు, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షితమైన రవాణా వ్యవస్థను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అదే క్రమంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తూ మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. అభివృద్ధి పనులు పూర్తయ్యితే ఆలేరు నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలు మరింత మెరుగుపడ్తాయని అన్నారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, మరిన్ని అభివృద్ధి పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. నల్లగొండ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రోడ్లు, సాగునీరు, వ్యవసాయం, తదితర రంగాల్లో భారీ పెట్టుబడులు పెట్టి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రైతులు ఎక్కువ స్థాయిలో ధాన్యం పండిస్తున్నారని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలోనే ధాన్యం అత్యధికంగా పండించిన జిల్లా నల్లగొండ జిల్లా అని అన్నారు. నార్కట్‌పల్లి--మునుగోడు రహదారి అభివృద్ధి పనుల్లో స్థానిక రైతుల భూములకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను సైతం దశలవారీగా పూర్తి చేస్తామని చెప్పారు. రూ.600 కోట్లతో హ్యాం రోడ్లను, రూ.4000 కోట్లతో రాష్ట్రంలో అన్ని రోడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2028లో ఎస్ఎల్బీసీ సొరంగ మార్గం పూర్తి చేసి నార్కట్‌పల్లి మండల ప్రజలకు తాగు, సాగు నీరు అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ వేముల వీరేశం, బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి, కలెక్టర్ బి.చంద్రశేఖర్, సేతు బందు సీఆర్‌ఐఎఫ్ చీఫ్ వసంతనాయక్, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, నల్లగొండ ఆర్డీవో అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# పట్టిసీమకు నీళ్లు వదిలేందుకే మేడిగడ్డపై కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు.మొన్నటి వరకు గోదావరిలో నీళ్లే లేవని అబద్ధం చెప్పిన సీఎం... పారుతున్న గోదావరిని లైవ్ లో చూపించగానే మాటమార్చి కొత్త పల్లవి ఎత్తుకున్నారని ఎద్దేవా చేశారు. మేడిగడ్డ గేట్లు మూయకుండా కన్నెపల్లి మోటార్లు ఎలా నడుపుతారంటూ అవగాహన లేకుండా మాట్లాడుతున్నా రని దుయ్యబట్టారు.2028లో 28 లక్ష?లు, 2025లో 15లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా భద్రాచలానికి ఎలాంటి ముప్పు జరగలేదని గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్ల రెండు బ్యారేజీల్లో మొత్తం 8 టీఎంసీలంటే దాదాపు 80 వేల క్యూసెక్కుల నీరు మాత్రమే నిల్వ ఉంటుందని చెప్పారు. ఇదే విషయాన్ని తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్లు చెబితే సీఎం జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు. నిన్నటి దాకా నిపుణుల కమిటీ, రిటైర్డ్ ఇంజినీర్లు అని చెప్పిన సీఎం.. ఇప్పుడు నీళ్లు ఎత్తమని టెక్నికల్ సూచన చేయగానే వారిని జైల్లో పెడతామని బెదిరిస్తున్నారని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏనాడూ రిటైర్డ్ ఇంజనీర్లు మేడిగడ్డ సాధ్యం కాదని చెప్పలేదని గుర్తు చేశారు. మిడ్ మానేరుకు నేరుగా నీళ్లు తీసుకెళ్లడం కష్టం కాబట్టి, వరస బ్యారేజీలు కట్టి ఎల్లంపల్లి ద్వారా తీసుకెళ్లమని జస్టిస్ ఘోష్ కమిషన్‌కు అఫిడవిట్ ఇచ్చారని పేర్కొన్నారు. ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులు రూ. 8.5 కోట్ల ఖర్చుతో కాపర్ డ్యాం కట్టడం ద్వారా నీళ్లు ఎల్లంపల్లికి తీసుకువెళ్లొచ్చంటూ ప్రభుత్వానికి లేఖ రాశారని తెలిపారు. దాన్ని వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.మేడిగడ్డపై రిపోర్ట్ ఇచ్చిన ఎన్డీఎస్‌ఏ చైర్మెన్ చంద్రశేఖర్ అయ్యర్, అతుల్ జైన్‌ల హయాంలోనే పోలవరం కాపర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ ఆరు సార్లు కొట్టుకుపోవడం వల్ల రూ.7 వేల కోట్లకు పైగా నష్టం జరిగిందన్నారు. అలాంటి వారికి ప్రమోషన్లు ఇచ్చి ఇక్కడకు పంపితే మేడిగడ్డ 3 పిల్లర్ల కుంగుబాటుపై రిపోర్టులు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. హిట్లర్ తనకు ఆదర్శం అన్న రేవంత్ రెడ్డి, అదే హిట్లర్ తరహాలో హంతక భాష మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇగోలకు, పంతాలకు పోయి రైతుల పంటలను ఎండబెట్టొద్దని విజ్ఞప్తి చేశారు. తక్షణమే కన్నెపల్లి, దేవాదుల మోటార్లను పూర్తిస్థాయిలో ఆన్ చేసి రాష్ట్రాన్ని కరువు బారి నుంచి కాపాడలని సూచించారు. లేదంటే ఎన్టీపీసీ, సింగరేణితో పాటు హైదరాబాద్‌కు తాగునీటికి కష్టాలు తప్పవన్నారు. అదే జరిగితే ఎండిన ప్రతి పంటకు, రాలిన ప్రతి రైతు కన్నీటి బొట్టుకు తెలంగాణ సమాజం సీఎంను దోషిగా నిలబెడుతుందని హెచ్చరించారు.

# పవన్‌కల్యాణ్‌కు శస్త్ర చికిత్స.. పరామర్శించిన చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

అంబానీ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్నారు.ఏపీ సీఎంతో పాటు మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్ తదితరులు పరామర్శించారు.అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ గత కొంతకాలంగా కుడి భుజం నొప్పితో బాధపడుతున్న పవన్‌కల్యాణ్ వైద్య నిపుణుల సూచనల మేరకు చేయించకున్న ఆపరేషన్ విజయవంతమైందన్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రెండువారాల విశ్రాంతి అనంతరం పవన్‌కల్యాణ్ విధుల్లో పాల్గొంటారని వివరించారు. ఎడమ భుజానికి కూడా ఆపరేషన్ అవసరమా? కాదా? అని వైద్యుల సూచన మేరకు జరుగుతుందన్నారు.

# విజయవాడలో ఏడు ప్రయివేట్ ట్రావెల్స్ బస్సులు అగ్నికి ఆహుతి

(మొదటి పేజీ తరువాయి)

మెకానిక్ షెడ్‌లో నిలిపి ఉంచిన బస్సులకు మంటలు అంటుకోవడంతో ఈ ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే, ఆటోనగర్‌లోని ఓ మెకానిక్ షెడ్‌లో మరమ్మతుల కోసం ఒక బస్సును నిలిపారు. ఆ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే పక్కన పార్క్ చేసి ఉన్న మిగతా ఆరు బస్సులకు కూడా మంటలు వేగంగా వ్యాపించాయి. పెద్ద ఎత్తున అగ్నికీలలు ఎగిసిపడటాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే మూడు ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు జరగకపోవడంతో అధికారులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే, ఏడు బస్సులు పూర్తిగా దగ్ధమవడంతో భారీ ఆస్తి నష్టం వాటిల్లింది.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందా లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

# క్షిపణుల తయారీలో ప్రైవేట్ సంస్థలు

**న్యూఢిల్లీ, జూలై 12:** కేంద్రంలోని మోదీ సర్కార్ భారత రక్షణ ఉత్పత్తుల విధానంలో కీలక మార్పులు చేయబోతున్నది! క్షిపణుల తయారీ ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు కేంద్రం రంగం సిద్ధం చేసింది. డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన 'అస్త్రా మార్క్-2' క్షిపణి తయారీ కోసం ప్రైవేట్ సంస్థల నుంచి బిడ్లను ఆహ్వానించే అవకాశముందని, దీనికి ఇండోనేషియా ఆసక్తి కనబర్చినట్టు జాతీయ మీడియాలో వార్తా కథనాలు వెలువడ్డాయి.ఐకామ్, అదానీ, భారత్ ఫోర్జ్, టాటా గ్రూప్, మహీంద్రా గ్రూప్ నుంచి బిడ్లు దాఖలయ్యే అవకాశముందని తెలిసింది. యుద్ధ విమానాలు, డ్రోన్లు, ఫిరంగి, నౌకాదళ ప్లాట్‌ఫామ్ వంటి రంగాల్లో భారత్ ఇప్పటికే ప్రైవేట్ భాగస్వామ్యాన్ని అనుమతించింది. క్షిపణుల రంగాన్ని కూడా ప్రైవేట్ కంపెనీలకు అప్పగించటం ద్వారా, అస్త్రా మార్క్-2 మొదటి ప్రైవేట్ తయారీ క్షిపణి అవుతుందని వార్తా కథనాలు వెలువడ్డాయి.

# కన్నీటి వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశాల మేరకు పూర్తి అధికారిక లాంఛనాలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. జానకి కుమారుడు మురళీకృష్ణ ఈ ఏడాది జనవరిలోనే మరణించడంతో ఆమె మనవరాలు అప్సర దహన సంస్కార కార్యక్రమాలు నిర్వహించారు. కనియనహుండి గ్రామంలోని జానకి అభిమాని నవీన్‌కు చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఈ అంత్యక్రియలు జరిగాయి. **భావోద్వేగానికి గురైన అభిమానులు** ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మహారాజా కాలేజ్ మైదానంలో సినీ ప్రముఖులు, సంగీత దర్శకులు, కళాకారులు, వేలాది మంది అభిమానులు ఆమెకు కన్నీటి వీడ్కోలు పలుకుతూ నివాళులర్పించారు. అంతిమ సంస్కారాల కోసం ఆమె భౌతికకాయాన్ని హెచ్.డి. కోటె తాలూకాలోని కనియనహుండి తోటలోకి తరలించారు. అక్కడ కాసేపు అభిమానుల సందర్శనార్థం భౌతికకాయాన్ని ఉంచారు. మధ్యాహ్నం 3:05 గంటలకు అంతిమ యాత్ర ప్రారంభమైంది. ఆమె కుటుంబ సభ్యులు, పోలీసులు, అధికారులు వాహనాల్లో వెంట వెళ్లారు. తమ అభిమాన గాయనికి చివరిసారిగా అభిమానులు దారి పొడవునా నీరాజనం పట్టారు. పోలీసులు భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు.

## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధణలో ప్రభుత్వం విఫలం: బిజెపి చీఫ్

(మొదటి పేజీ తరువాయి)

లేదని ఆయన మండిపడ్డారు. ఎన్‌డిఎస్‌ఏ నివేదికలను పట్టించుకోకుండా మూడు వర్కింగ్ సీజన్లను వృథా చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టి తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీల పునరుద్ధరణ పనులు ఆలస్యం కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి నుంచి 200 టిఎంసిల నీటిని వనియోగించుకునే అవకాశం కోల్పోయిందని ఆయన విమర్శించారు. ఎన్‌డిఎస్‌ఏ సమగ్ర పరిశీలన చేసి, సాంకేతికతను పరిశీలించి, పునరుద్ధరణకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా చేసిన సూచనలను పెడచెవిన పెట్టారని ఆయన విమర్శించారు. ముందే పునరుద్ధరణ పనులు చేపట్టి ఉంటే ఉత్తర తెలంగాణలో సుమారు ఇరవై నుంచి ఇరవై ఐదు లక్షల ఎకరాలకు నీరు అందేదని, హైదరాబాద్‌కూ తాగు నీటి సమస్య ఉండేది కాదని ఆయన తెలిపారు.విజిలెన్స్ నివేదికను బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పినాకిని చంద్ర ఘోష్ కమిషన్ ముందు రాష్ట్ర ప్రభుత్వం తన వాదనను సక్రమంగా వినిపించడంలో విఫలమైందని ఆయన తూర్పారపట్టారు. పంప్ హౌస్‌లు, టన్నెల్లు, రిజర్వాయర్లతో సహా మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. రూ. 1.30 లక్షల కోట్ల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరంపై సమగ్ర విచారణ జరిపించేందుకు ఎందుకు వెనుకాడుతున్నారని రాంచందర్ రావు తన లేఖలో ప్రశ్నించారు.

# విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**జగిత్యాల, జూలై 12:**విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం సమీపంలోని చలగల్ వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి మంత్రి ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్రీయ విద్యాలయం కోసం వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలోని ఐదు ఎకరాల విలువైన భూమిని కేటాయించినట్టు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, జగిత్యాల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో అండగా ఉంటామని అన్నారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ.. కేంద్రీయ విద్యాలయాలు నాణ్యమైన విద్యకు చిరునామాగా నిలుస్తున్నాయని చెప్పారు. జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయడం జిల్లాకు గొప్ప అవకాశమని, త్వరలో తాత్కాలిక భవనంలో తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరో ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ?ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. జిల్లాకు కేంద్రీయ విద్యాలయం రావడం గర్వకారణమని, విద్యాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అన్నారు.

# ఇటీవల కురుస్తున్న వర్షాలకు ముందస్తు జాగ్రత్తలు

**- సైడ్ కాలువలను శుభ్రపరుస్తున్న సర్పంచ్ సుగుణ స్వామి**

**ములుగు జిల్లా ప్రతినిధి వెంకటాపూర్(రామప్ప) జూలై 12 (పీపుల్స్ న్యూస్)** ఈ ఇటీవల కురుస్తున్న వర్షాల దృష్ట్యా గ్రామంలో ఎక్కడా వర్షపు నీరు నిలవకుండా ఉండేందుకు వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ సుగుణ స్వామి చర్యలు చేపట్టారు.గ్రామంలోని సైడ్ కాలువలు పూడికతో నిండి వర్షపు నీరు ఆగిపోతుండడంతో, లేబర్ల సహాయంతో జె సి బి సహాయంతో కాలువలను శుభ్రపరిచే పనులను సర్పంచ్ స్వయంగా పర్యవేక్షించారు. వర్షపు నీరు ఎప్పటికప్పుడు కాలువల ద్వారా వెళ్లిపోయేలా, రాళ్లు, చెత్త, గడ్డిని తొలగించి కాలువలను నీటుగా తయారుచేస్తున్నారు. వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామాన్ని సురక్షితంగా ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ సుగుణ



స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు ఎన్



ఎస్ యు ఐ అధ్యక్షుడు కోటి ఆత్మ కమిటీ డైరెక్టర్ కాయత రవి గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదవాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఇందిరమ్మ ఇండ్లు.

**- సొంతింటి కలను సాకారం చేస్తూ గుడిసెల లేని నూతన తెలంగాణ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం శ్రీకారం.**







**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 12 (పీపుల్స్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఘనంగా విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగింది.

మరోవైపు దశాబ్దాలుగా పేద కుటుంబాల జీవితాల్లో కలగానే మిగిలిపోయిన సొంతింటి కల ను నిజం చేస్తూ ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక ముందడుగు వేసింది.ఎన్నో ఏళ్లుగా గుడిసెల్లో, అద్దె ఇళ్లలో, వర్షానికి తడుస్తూ... చలికి వణుకుతూ... కనీస భద్రత లేకుండా జీవనం గడిపిన పేద కుటుంబాలకు ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు పథకం కొత్త జీవితానికి నాంది పలుకుతోంది. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఐదు లక్షల రూపాయల గృహనిర్మాణ వ్యయాన్ని పూర్తిగా ప్రభుత్వమే భరిస్తూ, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టే మహత్తర కార్యక్రమాన్ని అమలు









చేస్తోంది. ఈ పథకం ప్రభావానికి నిలువెత్తు నిదర్శనం ములుగు జిల్లా....స్థానిక మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో రాష్ట్రంలోనే అత్యధిక ఏజెన్సీ ప్రాంతంగా గుర్తింపు పొందిన ములుగు జిల్లాకు ఐదు వేలకుపైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం గిరిజన గుడాల్లో ఆనందోత్సవాలు వెల్లి విరిసాయి. వీటిలో ఇప్పటికే 1,315 మంది లబ్ధిదారులు గృహప్రవేశాలు పూర్తి చేసి కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవనం సాగిస్తున్నారు.మంత్రి ప్రత్యేక చొరవ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనం. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం "గుడిసెలు లేని తెలంగాణ" లక్ష్యంగా ప్రతి అర్హత కలిగిన కుటుంబాన్ని గుర్తిస్తూ నిరంతర ప్రక్రియగా ఇళ్ల మంజూరు కొనసాగుతోంది.ఈ విజయానికి మరో ప్రత్యేక కోణం రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క చూపుతున్న ప్రత్యేక చొరవ. తన సొంత నియోజకవర్గమైన ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన కుటుంబాలకు శాశ్వత నివాస భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోంది.దానికి ఉత్తమ ఉదాహరణ రాఘవపట్నం--ఇప్పలగడ్డ ప్రాంతం. ఈ ఏజెన్సీ గ్రామపంచాయతీని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి 90 మంది గిరిజన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడమే కాకుండా, అక్కడ నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇండ్ల సముదాయానికి లబ్ధిదారులే స్వచ్ఛందంగా "సీతక్క కాలనీ" అని పేరు పెట్టుకోవడం ప్రజా ప్రభుత్వంపై, మంత్రి సీతక్కపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనం.కొండాయి గ్రామం పేరు వినగానే జంపన్న వాగు వరదల కారణంగా గతంలో ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనలు గుర్తుకొస్తాయి. అలాంటి ప్రమాదకర ప్రాంతాల్లో నివసించే కుటుంబాలకు శాశ్వత భద్రత కల్పించాలనే ఉద్దేశంతో సురక్షిత ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి కొత్త జీవితం అందించిన ఘనత కూడా ప్రజా ప్రభుత్వానికే దక్కుతుంది.మొదటి విడత విజయవంతంగా కొనసాగుతుండ గానే, రెండో విడతలో కూడా ములుగు జిల్లాలో 3,430 గుడిసెలు ఉన్నట్లు అధికారుల గుర్తింపులోకి రావడంతో ఆయా కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. రాష్ట్రంలో ఏ ఒక్క పేద కుటుంబానికి కూడా తాత్కాలిక నివాసం లేకుండా ఉండకూడదనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాలకు సరైన ఇల్లు లేకపోవడం వల్ల సామాజికంగా ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యేవి. ముఖ్యంగా యువతి, యువకులకు పెళ్లి సంబంధాలు వచ్చినా "సొంత ఇల్లు లేదు" అనే కారణంతో సంబంధాలు తిరస్కరించబడిన పరిస్థితులు ఉండేవి. కానీ నేడు ఇందిరమ్మ ఇల్లు ఉండటం ఒక కుటుంబ గౌరవానికి ప్రతీకగా మారింది.గతంలో "పెళ్లి చేసి చూడు... ఇల్లు కట్టి చూడు..." అనే సామెత ఉండేది. కానీ ప్రజా ప్రభుత్వం ఆ సామెతకే కొత్త అర్థం తీసుకొచ్చింది. సొంతింటి నిర్మాణం ఇక ధనవంతులకే పరిమితం కాదని, పేద కుటుంబాల కల కూడా సాకారం అవుతుందని ఇందిరమ్మ ఇండ్లు నిరూపిస్తున్నాయి.ఇది కేవలం గృహనిర్మాణ పథకం మాత్రమే కాదు... పేదవాడి జీవితాన్ని మార్చే సామాజిక విప్లవం. భద్రమైన నివాసం, కుటుంబానికి గౌరవం, మహిళలకు రక్షణ, పిల్లలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పిస్తూ పేదల జీవితాల్లో శాశ్వత మార్పుకు నాంది పలుకుతోంది.దశాబ్దాలుగా పేదవారి కలను నిజం చేసి, గుడిసెల్లో బతికిన కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించిన ఘనత నేడు ప్రజా ప్రభుత్వానికే దక్కుతోంది.ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి ...రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.... ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి...


# సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్,డ్రైవ్.. 354 మందిపై కేసులు

**సైబరాబాద్ కమిషనరేట్,క్రైమ్ బ్యూరో జూలై 12 (పీపుల్స్ న్యూస్) :** వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ ఏడిసీపీ ట్రాఫిక్ ×, జి హన్మంతరావు తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 354 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.299 ద్విచక్ర వాహనదారులు,17 ఆటోలు,38 కార్లు, 00 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఏసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే ---305 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,-31 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -18 మంది 301 ఎం



జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించా రు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణ మైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం లో258 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.08 మందికి జరిమానా, జైలు శిక్ష, 01 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,249 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# అటవీ శాఖలో యూనియన్ నేత పర్సెంటేజీల మేత..?




**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 12 (పీపుల్స్ న్యూస్)** ములుగు జిల్లా అటవీ శాఖలో ఓ ఇంచార్జ్ రేంజ్ అధికారి వ్యవహారశైలిపై తీవ్ర చర్చ సాగుతోంది. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముందుండాల్సిన యూనియన్ నాయకుడే ప్రతి పనిలో పర్సెంటేజీలకు ప్రాధాన్యం ఇస్తూ వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు శాఖలో కలకలం రేపుతున్నాయి. కాంట్రాక్టు పనుల్లో తన డ్రైవర్‌ను బినామీ కాంట్రాక్టర్‌గా రంగంలోకి దించి పనులు చేయించడం నుంచి, బీట్ అధికారుల వద్ద పై అధికారుల నిర్వహణ పేరుతో వసూళ్లు చేయడం వరకు అనేక అంశాలు శాఖలో చర్చనీయాంశంగా మారాయి.అటవీ అవినీతిని అరికట్టాల్సిన స్థానంలో ఉన్న వ్యక్తే అక్రమాలకు కేంద్రబిందువుగా మారారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ములుగు జిల్లా పరిధిలో జరుగుతున్న ఈ వ్యవహారాలపై పూర్తి వివరాలతో,సంబంధిత ఆధారాలతో ప్రత్యేక కథనం సోమవారం సంచికలో.

# ఓటరు జాబితా సవరణపై అవగాహన



**మేడిపల్లి :జూలై 12 (పీపుల్స్ న్యూస్)** మేడ్చల్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్‌లో ఆదివారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని నిర్వహించారు. మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆదేశాల మేరకు, 9వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాను పరిశీలిస్తూ, కొత్తగా అర్హత పొందిన వారి పేర్ల నమోదుతో పాటు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులపై ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతీ ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గీతా కార్మిక సంఘం చైర్మన్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశగోని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి చంద్రిక, పీఎంసీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చి. అజయ్ రెడ్డి, పీఎంసీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాడేగి సాయిరామ్ గౌడ్, పీఎంసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దుర్గా, బోడేగే ఉదయ్ రాజ్, దుబ్బాక నటరాజ్, ఎర్ర నరసింహతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదు

**- రెండు రోజుల్లో 478 మందిపై కేసులు**

**హైదరాబాద్ కమిషనరేట్,క్రైమ్ బ్యూరో జూలై 12 (పీపుల్స్ న్యూస్) :**
నగర రహదారులపై ప్రయాణికుల భద్రతను పెంపొందించడానికి , రోడ్డు ప్రమాదాలను నివారించడానికి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఈ నెల 10, 11 తేదీలలో (శుక్ర, శనివారాల్లో) రెండు రోజుల పాటు నగరం అంతటా డ్రంకెన్ డ్రైవింగ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సోదాల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ మొత్తం 478 మంది డ్రైవర్లు పట్టుబడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పట్టుబడిన వారిలో అత్యధికంగా ద్విచక్ర వాహనదారులు ఉన్నారు. మొత్తం 478 కేసులలో 398 ద్విచక్ర వాహనాలు, 42 త్రిచక్ర వాహనాలు (ఆటోలు), 38 నాలుగు చక్రాల (కార్లు) ఇతర భారీ వాహనాల డ్రైవర్లపై కేసులు నమోదు చేశారు. మద్యం సేవించిన వారి రక్తంలో ఆల్కహాల్ స్థాయిలను నిర్ధారించే బ్రీత్ అనలైజర్ పరీక్షలలో షాకింగ్ నిజాలు బయటపడ్డాయి. ప్రమాదకర స్థాయిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిలో 30 – 50 బీఏసీ 97 కేసులు, 51 – 100 బీఏసీ 197 కేసులు, 101 – 150 బీఏసీ 92 కేసులు, 151 – 200 బీఏసీ 54 కేసులు, 201 – 250 బీఏసీ 20 కేసులు, 251 – 300 బీఏసీ 4 కేసులు, 300 అంతకంటే ఎక్కువ బీఏసీ 14 కేసులున్నాయి. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల "జీరో టాలరెన్స్" (సహించేది లేదు) విధానాన్ని అమలు చేస్తున్నట్లు ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తప్పవని, ఈ ప్రత్యేక డ్రైవ్‌లు భవిష్యత్తులోనూ నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు. రహదారి భద్రతకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, తనిఖీలలో వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# రైలు పట్టాలపై అనుమానాస్పద మరణాలు

## - ఏటా 1300 మంది మృతి

**సికింద్రాబాద్** జీఆర్పీ పరిధిలో రైలు పట్టాలపై వివిధ కారణాలతో ప్రతి సంవత్సరం సుమారు 1300 మంది మృతి చెందుతున్నట్లు కేసులు నమోదవుతున్నాయి. వీటిలో అత్యధికంగా బలవన్మరణాలు, ప్రమాదాలు ఉంటున్నాయి. ఆత్మహత్య కేసుల్లో ఎక్కువ మంది కడుపునొప్పి, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ తగాదాలు, వివాహేతర సంబంధాల కారణంగా ప్రాణాలు విడుస్తున్నారని కుటుంబ సభ్యులు, బంధువులు చెబుతున్నారు. ఇలా ఆత్మహత్యలకు పాల్పడే వారిలో అనేక మంది వేగంగా దూసుకొచ్చే రైలుకు ఎదురుగా వెళ్లి మృత్యు ఒడిలో చేరుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో మృతుల ఆనవాళ్లు గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించడం అత్యం క్లిష్టమైన పని.ఇటీవల చర్లపల్లి రైల్వేట్రాక్‌పై ఐటీ ఉద్యోగి విజయరెడ్డి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటన అప్పట్లో సంచలనంగా మారింది. ఆయనకు కుటుంబ, ఆర్థిక సమస్యలు ఉన్నట్లు ఆనవాళ్లు లేవు. పైగా చదువులో చురుగ్గా ఉండే కన్నబిడ్డలతో కలిసి ప్రాణాలు తీసుకోవడం వెనుక అసలు విషయం ఏమిటనే విషయం ఇప్పటికీ మిస్టరీగానే మిగిలింది.

# గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యం


**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 12 (పీపుల్స్ న్యూస్) :**

గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్‌లోని ప్రెస్టీజ్ ఐవీ అపార్ట్‌మెంట్స్ ఎదురుగా, కొత్తగూడ నుండి గూగుల్ ఆఫీస్‌కు వెళ్లే రోడ్డుపై సుమారు 30--35 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని మగ వ్యక్తి అపాస్మరక స్థతిలో పడి ఉండడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా మృతి చెంది ఉన్నాడు. అయితే అతని వివరాలు తెలియకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి చర్య కొరకు ఉస్మానియా హాస్పిటల్ మార్చురికి తరలించారు. మృతుడు నీలం రంగు టీ-షర్ట్, నలుపు రంగు షార్ట్స్ ధరించి ఉన్నాడు, నలుపు రంగు జుట్టు కలిగి ఉన్నాడు. మృతుడి గుర్తింపు లేదా అతని కుటుంబ సభ్యుల గురించి ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే, దయచేసి వెంటనే మాదాపూర్ పోలీస్ స్టేషన్ ను, సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించగలరు. ఇట్టి మగ వ్యక్తి శవం గురించి ఏదైనా ఆచూకీ తెలిసినచో వెంటనె మాదాపూర్ పోలీస్ స్టేషన్ సెల్ నెంబర్ 8712663109 కు లేదా డి.కృష్ణ మోహన్ ఎస్హెచ్ఓ మాధాపూర్ సెల్ నెంబర్ 8712663100 మొబైల్ నెంబర్ లకు తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.



# మొగుళ్ళపల్లి మండలానికి దక్కిన అరుదైన గౌరవం

- గిన్నిస్ వరల్డ్ రివార్డ్ లో గోల్డ్ మెడల్ సాధించిన ఏఆర్ కానిస్టేబుల్ కుమారుడు రిత్విక్ తేజాతో పాటు మరో నలుగురు చిన్నారులు
- చిన్నారులను అభినందించి క్యాష్ రివార్డ్ ను అందజేసిన మంత్రి కొండా సురేఖ





**మొగుళ్ళ పల్లి ప్రతినిధి జూలై 12(పీపుల్స్ న్యూస్)**

మొగుళ్లపల్లి మండల కేంద్రానికి అరుదైన గౌరవం దక్కింది. అతి చిన్న వయసులోనే మార్షల్ ఆర్ట్స్ రంగంలో తెలుగు రాష్ట్రాల కీర్తిని, భారతదేశ ప్రతిష్టతను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లి, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లోకి ప్రవేశించి..గోల్డ్ మెడల్ సాధించి..పలువురి ప్రముఖులచే అవార్డుతో పాటు ప్రశంస పత్రాన్ని అందుకున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి కేంద్రానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ మూగ రాజ్ కుమార్ ముద్దుల తనయుడు, ముదిరాజ్ కులంలో పుట్టిన కోహినూర్ వజ్రం మూగ రిత్విక్ తేజాను, మరియు వరల్డ్ రికార్డ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మరో ముగ్గురి చిన్నారులను ఆదివారం తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అభినందించారు. కంప్యూటర్ యుగంలో విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణిస్తున్న అతి చిన్న వయసు పిల్లలను చూసి మంత్రి సురేఖ సంబరపడ్డారు. అదేవిధంగా చిన్నారులు మారుమూల ప్రాంతం నుండి అంతర్జాతీయ స్థాయికి వెళ్లడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా నలుగురి చిన్నారులకు క్యాష్ రివార్డ్ అందజేశారు. అలాగే అటు చదువులో ఇటు మార్చల్స్ రంగంలో తనదైన ముద్ర వేసేలా ప్రోత్సహిస్తున్న రిత్విక్ తేజా తండ్రి, ఏఆర్ కానిస్టేబుల్ రాజకుమార్ ను మంత్రి సురేఖ, బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ లు అభినందించారు. అనంతరం మంత్రి చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడారు. పిల్లల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని, వారు అన్ని రంగాల్లో రాణించే విధంగా దృష్టి సారించాలని, నేటి విద్యార్థుల భవిష్య త్తే..రేపటి తెలంగాణ అభివృద్ధికి పునాదులు కావాలని, ఆ విధం గా తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు.

# పశు దొంగతనం కేసులో నలుగురు నిందితులపై కేసు నమోదు, ఇద్దరి అరెస్ట్

**- ములుగు ఎస్పై ఎస్ వెంకటేష్**





**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 12 (పీపుల్స్ న్యూస్)**

ములుగు జిల్లా, ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లంపల్లి గ్రామంలో జరిగిన పశు దొంగతనం కేసులో పోలీసులు నలుగురు నిందితులపై కేసు నమోదు చేసి, ఇద్దరి నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులు పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది.కేసు వివరాలు:ములుగు పోలీస్ స్టేషన్లో కాట్లా లక్ష్మణ్ (45) ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.ఫిర్యాదులో, తనకు 13 గొర్రెలు, 4 మేకలు ఉండగా, 24-02-2025 రాత్రి తన ఇంటి పాకలో కట్టివేసి వెళ్లినట్లు, 25-02-2025 తెల్లవారుజామున 4:30 గంటలకు చూడగా 6 గొర్రెలు మరియు 4 మేకలు (సుమారు రూ. 2,00,000/- విలువ) కనిపించకుండా పోయినట్లు పేర్కొన్నారు. తెలియని దొంగలు తాళ్ళు కోసి పశువులను దొంగిలించినట్లు తెలిపారు.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, విచారణ చేపట్టారు. సాయంత్రం 6 గంటల సమయంలో, ములుగు పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ బి.చంద్రశేఖర్ నర్సంపేట్ రోడ్డు, మల్లంపల్లి ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేస్తుండగా, అనుమానాస్పద స్థితిలో ఇద్దరు వ్యక్తులు కనిపించారు.వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, వారు నిందితులు మనుపతి అంజయ్య (28) ఒర్సు శ్రీకాంత్ (26) గా గుర్తించారు.ఇరువురు నిందితులు పశు దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు. వారి సమాచారం మేరకు మల్లంపల్లి గ్రామంలోని బనోత్ సంతోష్ వద్ద దొంగిలించిన పశువులను అమ్మినట్లు, అతను కూడా నిందితుడిగా గుర్తించబడ్డాడు. ఈ కేసులో ఇంకా ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. అని ములుగు ఎస్పై ఎస్ వెంకటేష్ తెలిపినారు.

# : అతి చిన్న వయసులోనే స్పేస్ టెక్ స్టార్టప్

## - రికార్డు సృష్టించిన 19ఏళ్ల యువకుడు





**హైదరాబాద్ :**19 ఏళ్లు కెరీర్ ఏంటో తెలియక చాలామంది తడబడే వయసు. ఆ యువకుడు మాత్రం అందుకు భిన్నం. చిన్న వయసులోనే పెద్ద కలను ఎంచుకున్నాడు. అంతరిక్షం వైపు దృష్టి సారించాడు. ఎలాన్ మస్క్‌ని రోల్ మోడల్‌గా తీసుకున్నాడు. ఇండియాలోనే అత్యంత పిన్న వయసులో స్పేస్ టెక్ స్టార్టప్ పెట్టి రికార్డు సృష్టించాడు. హైదరాబాద్ వేదికగా రీ-యూజబుల్ రాకెట్ ఇంజిన్ కనిపెట్టి భారత అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన జైనుల్ అబేదిన్ సక్సెస్ స్టోరీ ఇప్పుడు చూద్దాం.చిన్ననాటి నుంచే అంతరిక్షంపై ఆసక్తి : సాధారణంగా 19ఏళ్ల వయసంటే చదువు, కెరీర్ గురించి ఆలోచిస్తారు. ఈ యువకుడు మాత్రం అందుకు భిన్నం. చిన్ననాటి నుంచే అంతరిక్షంపై ఉన్న ఆసక్తితో ఆ రంగంలో రాణించాలనుకున్నాడు. అనుకున్నదే ఆలస్యం అబ్యోమ్ స్పేస్ టెక్ అండ్ డిఫెన్స్ అనే సంస్థకు శ్రీకారం చుట్టాడు. అతిపిన్న వయసులోనే స్పేస్ టెక్ వెంచర్ ప్రారంభించిన యువకుడిగా రికార్డు సృష్టించాడు . అతడి ప్రతిభను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2020లో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు ఎంపిక చేసిన నలుగురు యువకుల్లో జైనుల్‌కు చోటు కల్పించింది. ఈ అవకాశం అతడి కలకు మరింత ప్రోత్సాహాన్నిచ్చింది. సొంతూరులో ఫిజిక్స్ డిగ్రీ పూర్తి : ఈ యువకుడు జైనుల్ అబేదిన్. ఉత్తర్‌ప్రదేశ్ స్వస్థలం. తండ్రి ఉద్యోగ రీత్యా కోల్‌కతాలో పదో తరగతి పూర్తి చేశాడు జైనుల్. ఆ తర్వాత సొంతూరులో ఫిజిక్స్ డిగ్రీ పూర్తి చేశాడు. బాల్యం నుంచే అంతరిక్షం అంటే మక్కువ ఎక్కువ. ముఖ్యంగా ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్ స్పేస్ ఎక్స్ ద్వారా చేస్తున్న ప్రయోగాలు జైనుల్‌లో స్పేస్ రంగంపై మరింత ఆసక్తిని పెంచాయి. తనకున్న ఫిజిక్స్ నాలెడ్జ్‌తోనే ఈ రంగంలో ఏదైనా సాధించాలని నిర్ణయించుకున్నాడు.బిట్స్ పిలానీ క్యాంపస్ నుంచి పిలుపు : కెట్ ప్రయోగాల టెస్టింగ్ కోసం జైనుల్ అనువైన స్థలం కోసం వెతుకుతున్న క్రమంలో ప్రతిష్టాత్మక బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్ నుంచి పిలుపు వచ్చింది. క్యాంపస్‌లో లాంచ్ స్టేషన్ ఏర్పాటు చేసుకునేందుకు బిట్స్ ఏకంగా 2 ఎకరాల స్థలం కేటాయించింది. అలా సొంతూరు నుంచి హైదరాబాద్ చేరిన జైనుల్ ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోలేదు. దాదాపు 3 వేరియంట్ల రాకెట్ ఇంజిన్ డిజైన్లపై దృష్టి సారించాడు. ఫలితంగా ఇటీవలే రీ యూజబుల్ లిక్విడ్ రాకెట్ ఇంజిన్‌ని తయారు చేసి దాని పరీక్షించటంలోనూ విజయం సాధించాడు.“ఉత్తర్‌ప్రదేశ్‌లో కుషీనగర్ అనుకున్నా. పెరిగే కొద్దీ కలలు చెదిరిపోతాయి. కానీ నా ఆసక్తిని వృత్తిగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నా. ఖగోళశాస్త్రం, విశ్వ పరిణామం, అంతరిక్ష భౌతిక శాస్త్రం అన్నీచదవడం అలవాటు చేసుకున్నా. అంతరిక్ష సాంకేతికతకు అవన్నీ అనుబంధ విభాగాలు. ఆ ఆసక్తి, ఉత్సాహమే రాకెట్ తయారీ వైపు నడిపించింది. 2020లో భారత ప్రభుత్వం ఈ రంగంలో దేశం మొత్తం మీద కొత్త రాకెట్ల తయారీలో నలుగురు యువకులకు పరిశోధనల అవకాశం కల్పించింది. ఇస్రో సహకారంతో అబ్యోమ్ సంస్థ స్థాపించా” – జైనుల్ అబేదిన్, అబ్యోమ్ స్పేస్ టెక్ ఫౌండర్‌రీ-యూజబుల్ రాకెట్?తో ఎన్నో ప్రయోజనాలు : ఈ ప్రయోగంలో ఇంజిన్ రూపకల్పన, కంట్రోల్ సిస్టమ్స్, డేటా అక్విజిషన్, గ్రౌండ్ సపోర్ట్ వరకు అన్నింటినీ అబ్యోమ్ సంస్థే సొంతంగా అభివృద్ధి చేసింది. సాధారణంగా రాకెట్ ప్రయోగాల్లో ప్రతిసారీ కొత్త ఇంజిన్ వాడటం వల్ల వందల కోట్లు ఖర్చవుతాయి. కానీ ఈ రీ-యూజబుల్ ఇంజిన్ అందుబాటులోకి వస్తే ఒకే ఇంజిన్‌ను పలుమార్లు వాడుకోవచ్చు. ఇది భారత అంతరిక్ష రంగంలో ఖర్చును భారీగా తగ్గించనుంది.5వేల మందికి పైగా విద్యార్థులకు స్పేస్ టెక్‌లో శిక్షణ : జైనుల్ కేవలం ఇంజిన్ తయారుచేయడమే కాదు సొంతగా కమర్షియల్ టెస్ట్ ఫెసిలిటీని కూడా ఏర్పాటు చేశాడు. ప్రస్తుతం ఐఐటీ మద్రాస్, ఐఐటీ బాంబే, బిట్స్ పిలానీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు తమ పరిశోధనల కోసం ఈ కేంద్రాన్నే వినియోగిస్తున్నాయి. ఇప్పటివరకు దాదాపు 5 వేల మందికి పైగా విద్యార్థులకు స్పేస్ టెక్‌లో శిక్షణ ఇవ్వడంతో పాటు ఇంటర్న్‌షిప్స్ కూడా అందిస్తున్నాడు.రీ యూజబుల్ ఇంజిన్‌ని అందుబాటులోకి తీసుకువచ్చి భారత అంతరిక్ష రంగ సత్తాని ప్రపంచానికి చాటడమే లక్ష్యంగా దూసుకుపోతున్నాడు ఈ యువ శాస్త్రవేత్త. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు అందుకోవాలని మనమూ ఆశిద్దాం.“2 రకాల రాకెట్ ఇంజిన్ల సామర్థ్యాన్ని విజయవంతంగా పరీక్షించాం. అవి, బ్యాటిల్‌షిప్ 1, బ్యాటిల్ షిప్ 2. అక్కడ ఇంజిన్లే కాక, స్టార్టప్‌లు, విద్యాసంస్థలు వచ్చి వారి ఘన ఇంధన, హైబ్రిడ్ రాకెట్ ఇంజిన్లు, లిక్విడ్ రాకెట్ ఇంజిన్లు పరీక్షించుకునేలా దాన్ని తీర్చిదిద్దాం. దేశంలో ఏటా 3-5 రాకెట్లే ప్రయోగిస్తున్నాం. మనకు ఏడాదికి 50కి పైగా ప్రయోగాలు అవసరం. పునర్వినియోగ రాకెట్లతోనే అది సాధ్యం అవుతుంది. భారతీయ అంతరిక్ష చరిత్రలోనే తొలిసారి రాకెట్ ఆకాశంలోకి వెళ్లి సురక్షితంగా భూమిపై దిగడాన్ని మనం చూడబోతున్నాం”

# రాజకీయ జగడాలు కాదు.. సాగు జలాలు ఇవ్వాలి: సాంబశివరావు







**వనపర్తి, జూలై 12 (పీపుల్స్ న్యూస్) :**

రాష్ట్రంలో రాజకీయ దిగడాలు మాని సాగు జలాలను అందించేందుకు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే సీపీఐ శాసనసభ పక్ష నేత కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఆదివారం వనపర్తి ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సిపిఐ ఉమ్మడి జిల్లా మూడు రోజుల రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు కన్నెపల్లి రిజర్వాయర్ నింపి నీళ్లు ఇవ్వాలని హరీష్ రావు, కేటీఆర్, నింపితే తెగి కొట్టుకుపోయి నష్టం జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని దీనిపై నీచ రాజకీయాలు, బూతు పురాణం సరికాదని, సంయమనం పాటించాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ కాంగ్రెస్ వ్యాఖ్యలను తీరును సిపిఐ ఖండిస్తోందన్నారు. మూడేళ్ల క్రితం కాళేశ్వరం పిల్లర్లు కుంగుబాటుపై మూడేళ్ల క్రితం నేషనల్ డ్యామ్ సేఫ్ అథారిటీ పరిశీలించి సిడబ్ల్యుసికి నివేదిక పంపిన ఇంతవరకు సిడబ్ల్యుసి తుది నిర్ణయం తీసుకోలేదన్నారు. కాళేశ్వరం విషయంలో రాజకీయ నిర్ణయాలు సరికాదని సిడబ్ల్యుసి నివేదిక ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. ఆంధ్రప్రదేశ్ పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించిన కేంద్రం తెలంగాణ ఏ ప్రాజెక్టుకు ఇంతవరకుజాతీయ హోదా ఇవ్వలేదని, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రకు పోలవరం కు జాతీయ హోదా కల్పించినందుకు తెలంగాణ పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా కల్పిస్తేనే సమన్యాయం జరుగుతుందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు రంగారెడ్డి నల్గొండ జిల్లాలకు సాగునీరు అందుతుందన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జూరాల కెఎల్ఐ నెట్టెంపాడు బీమా కోయిల్ సాగర్ తదితర ప్రాజెక్టులు పెండింగ్ లోనే ఉన్నాయని ఐదు ఆరు లక్షల కోట్లు ఖర్చు పెడితే ప్రాజెక్టులు పూర్తి అవుతాయని ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. భారత గడ్డపై సిపిఐ కి వందేళ్లు దాటిందనా ప్రజల పక్షాన నిటారుగా నిలబడి రాజీలేని పోరాటం చేస్తోందని, సమరశీల పోరాటాల ద్వారా ఎర్రజెండా మరింత ఎరుపెక్కిందన్నారు. కమ్యూనిస్టు పార్టీపై కారుకూతలు కూసేవారు ఒక్కరోజైనా కమ్యూనిస్టుగా బతికితే దాని మాధుర్యం తెలుస్తుందని, మనిషి మనిగడ కోసమే పుట్టిన సిద్ధాంతం కమ్యూనిజం అన్నారు. ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ఎర్రజెండా పోరాట చాయలు ఉంటాయని దోపిడీ రహిత పేదల రాజ్యం స్థాపించడమే ఎర్రజెండా లక్ష్యమన్నారు. రాజకీయ శిక్షణ తరగతులు పార్టీకి జీవం లాంటివని తాజా రాజకీయ అంశాలతో పాటు సిద్ధాంతాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంధితగా పయనిస్తుందని దాన్ని దాచి పెట్టేందుకే నరేంద్ర మోడీ పొదుపు మంత్రం పటిస్తున్నారన్నారు. హిందుత్వ ఎజెండాతో ఓట్ల లబ్ది పొందేందుకు, రాజ్యాంగ వ్యవస్థను తుంగలో తొక్కినందుకు రాజ్యాంగ పీఠికకు బిజెపి ఉరితాళ్లు పేనుతోందన్నారు. దేశ సంపద కొందరి చేతిలో కేంద్రీకృతమయ్యే విధానాలను అనుసరిస్తుందని, పేదల సంక్షేమ పథకాలను ఉచితాల పేరుతో ఎత్తివేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందని, అలాంటప్పుడు కార్పొరేట్లకు బహుళ జాతి కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. ఉచితపథకాలపై విష ప్రచారం చేస్తున్న కేంద్రం, మౌన జాతి కంపెనీలకు ఇస్తున్న లక్షల కోట్ల రాయితీపై ఎందుకు ప్రచారం చేయటం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, పేదల గుడిసెలను కూలిస్తే పాలకుల గుండెల్లో గుణపాలు దిగుతాయని హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ శ్రేణులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 9 నుంచి 16 వరకు దేశవ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహిస్తున్నామని సెప్టెంబర్ 1న కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఢిల్లీలో భారీ ప్రజా ప్రదర్శన నిర్వహిస్తున్నామని విజయవంతం చేయాలన్నారు. ఈరోజు సిపిఐ నేత జితేందర్ రెడ్డి భారత కమ్యూనిస్టు పార్టీ విప్లవోద్యమ చరిత్ర అంశంపై తరగతులు బోధించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ, రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, కేశవులు గౌడ్, సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి విజయరాములు, నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి గద్వాల జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు నారాయణపేట జిల్లా కార్యదర్శి నరసింహులు వివిధ జిల్లాల నాయకులు రమేష్ సురేష్ శ్రీరామ్ మోష శ్రీహరి గోపాలకృష్ణ రాబర్ట్ భాస్కర్ అబ్రహాం దంగు కుర్మయ్య రవీందర్ వంక గోపాల్ కాకం బాలస్వామి కృష్ణవేణి గీత శ్యామల చెన్నమ్మ లావణ్య కురుమ లక్ష్మి శ్రీ విద్యా పద్మావతి భార్గవి ఇందిరా సంతోష్ శ్రీను దేవానంద్ పెంటయ్య లక్ష్మీపతి నరసింహ శెట్టి లక్ష్మీనారాయణ శెట్టి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జారాయుళ్ల మాయలో పేదలు..

●లక్షలు నొక్కి.. ప్రభుత్వ భూమి కట్టబెట్టి.
●ఆర్మర్డ్ కు కేటాయించినా..ఆగని కబ్జా!
●కబ్జా రాయుళ్లకు అధికారుల అండ.!
●ఐదు ఎకరాలు మాయం వెనుక ఉన్నది వారేనా?
●307 లో ఏమి జరుగుతుంది..!?



**కుత్బుల్లాపూర్: జూలై 12 (పీపుల్స్ న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజులరామారం లో ఉన్న ప్రభుత్వ సర్వే నంబర్ 307 లో అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారని ప్రజలు మండి పడుతున్నారు. నగరంలోని ఏ మూలన చూసిన గజం ఒక లక్ష ఉండే పరిస్తితి ఉన్న నేడు, కబ్జారాయలు మాత్రం వందల కోట్లు విలువ చేదు 5 ఎకరాల స్థలాన్ని ఏకంగా కబ్జా చేశారు. ఐతే దీని వెనుక రెవెన్యూ అధికారులు హస్తం ఉందనే ప్రచారం జరుగుతుంది. దీనిపై స్పందించాల్సిన రెవెన్యూ అధికారులు మాత్రం మౌనంగా ఉండటమే ఇందుకు నిదర్శనమని ప్రజలు అంటున్నారు. ఒక వేళ వారికి కబ్జా రాయుళ్లకు ఎలాంటి సంబంధం లేకపోతే ఎందుకు అలాంటి ఆరోపణలను ఖండించడంలేదని అంటున్నారు. దీని వెనుక అధికారులకు పెద్ద మొత్తంలో ముడుపులు అందాయని విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో హైడ్రా అధికారులు ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసినప్పటికీ తిరిగి అదే ప్రాంతంలో నిర్మాణం చేస్తూ అధికారులకు సవాలుగా మారారని ప్రజలు పేర్కొంటున్నారు.






**కబ్జాలు చేస్తూ... కోట్లు సంపాదన..!**
డబ్బులు సంపాదనే లక్ష్యం గా చేసుకొని కొందరు కబ్జా రాయలు ప్రభుత్వ భూములను చేరబట్టి అందులో మకాం వేస్తున్నారు. అంతరం అందులో డంపింగ్ చేస్తూ... వారికి సహకరిస్తున్న అధికారులకు ముడుపులు ఇచ్చి వారితో స్నేహం పెంచుకొని చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారు. దీనికరంగానే అధికారుల సైతం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో వీరుపై అనేక ఫిర్యాదులు, అనేక పరిస్థితులను పరిశీలించిన స్థానిక పోలీస్ స్టేషన్ అధికారులు వారిపై కేసులు నమోదు చేశారు. అయినా వారు వృత్తిని మార్చుకోకుండా కబ్జాలకు తెగబడడం మరింత విస్మయానికిగురి చేస్తుందని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

**రోడ్డున పడుతున్న పేదలు..!**
అధికారులు, కబ్జారాయుళ్లు కుమ్మక్కై చేస్తున్న ఈ ప్లాటింగులో రూపాయి రూపాయి కూడా పెట్టుకుని సొంతింటి కలను నిజం చేసుకోవాలనుకుంటున్న అనేకమంది పేద ప్రజలకు వీరు మాయ మాటలు చెప్పి వారి వద్ద నుండి లక్షల్లో డబ్బులు దోచుకొని వారికి ప్రభుత్వ ల్యాండ్ ను ఆటగాడుతున్నారు. దీని వలన భవిష్యత్తులో అక్కడ నిర్మించిన గదులపై చర్యలు తీసుకుంటే మొదట రోడ్డున పడేది కేవలం పెదవరేననే విషయము స్పష్టంగా అర్థం అవుతుంది. దీనివలన కబ్జా రాయుళ్లు కు జరిగే నష్టం మాత్రం ఏమి ఉండదని ప్రజలు అంటున్నారు. పేద ప్రజలు రూపాయి.. రూపాయి.. కూడబెట్టుకొని జీవితంలో గూడు కోసం ఆశపడితే.. చివరికి వాళ్ళు ఇలాంటి వారి బారిన పడి ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా హైడ్రా అధికారులు 307 పై మరోమారు దృష్టిపెట్టి కట్టడి చేస్తే పేద ప్రజలకు అండగా నిలబడిన వారవుతారని ప్రజలు గుర్తు చేస్తున్నారు.




# హమాలీలకు కూలీలు పెంచకుండా వెట్టి చాకిరీ!

**:- జూలై 20 నుండి ఆందోళన కార్యక్రమాలు.**



**రామగుండం,జులై 12-**
గోదావరిఖని హోల్ సేల్ కూరగాయల మార్కెట్ లో పని చేస్తున్న హమాలీలకు కూలీ రేట్లు పెంచాలని పలుమార్లు హోల్ సేల్ వ్యాపారులకు వినతి పత్రాలు ఇచ్చినా స్పందించలేదని కరీంనగర్ జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమస్యపై కరీంనగర్ డిప్యూటీ లేబర్ కమీషనర్ కి ఫిర్యాదు చేయగా ఇరుపక్షాలు చర్చించుకోవాలని సూచించారని,కానీ నెలలు గడిచినా వ్యాపారులు చర్చలకు రావడం లేదని తెలిపారు.హోల్ సేల్ వ్యాపారులు లేబర్ కమీషనర్ సూచనలను కూడా బేఖాతరు చేస్తూ హమాలీలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.రైతులను, ఆసాములను హమాలీ కూలీలపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు.హోల్ సేల్ వ్యాపారులు వెంటనే హమాలీల కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు.లేనిచో జూలై 20 నుండి గోదావరిఖని హోల్ సేల్ మార్కెట్ ముందు ఆందోళన కార్యక్రమాలు,ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.

# ఉద్యమకారుని కూతురికి ల్యాప్‌టాప్ అందజేసిన వ్యాల్ల హరీష్ రెడ్డి




**రామగుండం,జులై 12:-** రామగుండం నియోజకవర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు,బీఆర్ఎస్ పార్టీ రామగుండం పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు అల్లి గణేష్ కుమార్తె అల్లి గీతాంజలి బి.ఫార్మసీ పూర్తి చేసి ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించేందుకు ల్యాప్‌టాప్ అవసరమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.దీనిపై స్పందించిన హరీష్ రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గీతాంజలికి ల్యాప్‌టాప్‌ను అందజేశారు.ఈ సందర్భంగా వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గీతాంజలి ఉన్నత చదువుల్లో రాణించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.ల్యాప్‌టాప్ అందించినందుకు అల్లి గణేష్ కుటుంబ సభ్యులు వ్యాల్ల హరీష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎవరి ఓటు మిస్ కాకూడదు- ప్రతి అర్హుడికి ఓటుహక్కు

**- నాలుగవ వార్డ్ కౌన్సిలర్ పికే నరసింహ**



**నారాయణపేట, జూలై 12)**
4వ వార్డ్ లో ఇంటింటి సర్వేలో భాగంగా ఆదివారం దీూా తో కలిసి ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యులందరి పేర్లను నమోదు చేయించడం జరిగిందని నాలుగవ వార్డు కౌన్సిలర్ పికే నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తిరుపతి వెంకటేష్, కట్ట రమేష్,కల్లూరి ఆంజనేయులు, తిరుపతి అరుణ్ కుమార్ వెంకటేష్, దీూా విష్ణు.చంద్రకళ, తిరుపతి మూర్తి జాకీర్ తదిదారులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపేట సర్పంచ్ భర్త స్వతంత్ర నిర్ణయాలు..

**అధికారం ఉందని పబ్లిక్ టాయిలెట్స్ ని కూలగొట్టిన వైనం..**







**(లక్ష్మీదేవి పేట )ములుగు జిల్లా ప్రతినిధి జూలై 12 (పీపుల్స్ న్యూస్)**
నాకు ఇంకా కట్టిన బిల్లు రాలేదు ఎలా కూలగొడుతారన్న లక్ష్మీదేవిపేట మాజీ సర్పంచ్ గట్టు కుమారస్వామి. కూలగొట్టడానికి అధికారులు ఇచ్చిన కాపీ ని అడుగగా కార్యదర్శి స్పందించట్లేదు అన్న మాజీ సర్పంచ్.గ్రామ ప్రజలకి,ఉపయోగపడేలా కట్టిన పబ్లిక్ టాయిలెట్స్ బిల్లు ఇంతవరకు రాలేదని ఐన కూడా గ్రామ అభివృద్ధి లో నాటి అధికారుల నిర్ణయం మేరకు నిర్మాణం చేపట్టానని, కానీ నేడు అధికార బలం తో సర్పంచ్ భర్త ఆ టాయిలెట్స్ ని కూలగొట్టారని దీనిపై కలెక్టర్ కి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపిన మాజీ సర్పంచ్ గట్టు కుమారస్వామి..

# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

**తుర్కపల్లి , జులై 12 ప్రజా అక్షరం న్యూస్**
గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని తుర్కపల్లి మండల సర్పంచులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కోరారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల ఐలయ్య నివాసంలో తుర్కపల్లి మండలం దత్తాయి పల్లి ,వేల్పు పల్లి, గుజ్జవానికుంట తండా సర్పంచులు గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని బీర్ల ఐలయ్యను కోరారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించి అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జేరిపోతుల కర్ణాకర్, గుండ సిద్ధులు, దూప్సింగి నాయక్ , నాయకులు ఎరుకలి వెంకటేష్ గౌడ్, మల్లేశం, గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు




సోమవారం,
జూలై 13, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ప్రభుత్వ స్థలంలో క్లారియన్ హోటల్ నిర్మాణం?

- రికార్డ్స్ తారుమారు.. అండగా అధికారులు.
- ప్రభుత్వ స్థలంలో నిర్మాణంపై ఏసీబీ అధికారులు విచారణ చేపట్టాలి.
- హైడ్రా అధికారులు దృష్టి సాధించాలి.

శేర్లింగంపల్లి : జూలై 12 పీపుల్స్ న్యూస్)




గచ్చిబౌలిలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి మాయమైనట్లు ఆరోపణలు తీవ్ర చర్చనీయా ంశంగా మారాయి. ప్రభుత్వ రికార్డుల ప్రకారం సర్వే నంబర్లు 108, 110 పరిధిలో ఉన్న సుమారు 3,751 గజాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని స్థానికులు, సామాజిక కార్యకర్తలు ఆరోపి స్తున్నారు. ఈ భూమిపై ప్రస్తుతం క్లారియన్ హోట ల్ నిర్మాణం జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నా యి. ప్రభుత్వ భూమిని ప్రైవేటు భూమిగా చూపిస్తూ, రికార్డుల్లో మార్పులు చేసి ఆక్రమణకు పాల్పడ్డారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో కొందరు అధికారుల సహకారం కూడా ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికుల కథనం ప్రకారం, భూమి హద్దులు మార్చ డం, సర్వే వివరాలను తారుమారు చేయడం, సంబ ంధిత శాఖల పర్యవేక్షణలో లోపాలు వంటి అంశా ల కారణంగా ప్రభుత్వానికి చెందిన విలువైన స్థలం ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోకి వెళ్లిందని చెబుతు న్నారు.ఈ భూమి ప్రస్తుత మార్కెట్ విలువ వందల కోట్ల రూపాయలు ఉండే అవకాశమున్న నేపథ్యం లో, మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టా లని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూము ల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన సంబంధిత హైడ్రా, రెవెన్యూ శాఖలు ఈ వ్యవహారంపై స్పంది ంచి, పూర్తి స్థాయి సర్వే నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమాలు జరిగి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**అధికారుల అండతోనే..రికార్డ్స్ మార్పు.!**

సర్వే నంబర్ 111లో సుమారు 1,250 గజాల ప్రైవేటు స్థలం ఉంది. ఆ స్థలంలో సెల్లార్, స్టిల్ట్, ఐదు అంతస్తుల భవనం నిర్మించేందుకు టౌన్ ప్లాని ంగ్ విభాగం నుంచి చట్టబద్ధమైన అనుమతులు కూడా పొందాడు. అయితే, నిర్మాణ పనులు ప్రార ంభించే దశలోనే అతని దృష్టి పక్కనే ఉన్న ప్రభుత్వ భూములపై పడినట్లు సమాచారం.సర్వే నంబర్లు 108, 110లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కూడా తన నిర్మాణంలో

కలుపుకోవాలనే

ఉద్దేశంతో, సంబం ధిత అధికారులతో సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది.

తన




పలుకుబడిని ఉపయోగించి కొందరు టౌన్ ప్లానింగ్, మున్సిపల్ అధికారులను సంప్రదించగా, వారు కూడా అక్రమ ప్రణాళికకు సహకరించేందుకు సిద్ధమైనట్లు ఆరోపణలు ఉన్నాయి.అనుమతుల పరిధిని దాటి ప్రభుత్వ భూమిని ఆక్రమించే విధంగా పూర్తి కార్యాచరణ రూపొందించిన అధికారులు, ఇందుకు ప్రతిఫలంగా భారీ మొత్తంలో

లంచాలు డిమాండ్ చేసినట్లు సమాచారం. అధికారుల సూచనల మేరకు నిర్మాణదారుడు దశలవారీగా ప్రణాళికను అమలు చేస్తూ, ప్రభుత్వ భూమిని తన నిర్మాణంలో కలిపి భారీ హోటల్ ను నిర్మాణం చేశారు.

**అధికారుల పాత్రపై విచారణకు డిమాండ్.**

హైదరాబాద్ గచ్చిబౌలి ప్రాంతంలోని ప్రభుత్వ స్థలంలో నిర్మితమైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న క్లారియన్ హోటల్ వ్యవహారం మరోసారి చర్చనీ యాంశంగా మారింది. ప్రభుత్వ భూమిపై అక్రమం గా నిర్మాణం చేపట్టి, అనంతరం దానిని రెగ్యులరైజ్ చేసుకునేందుకు ప్రయత్నాలు జరిగినట్లు ఆరో పణలు వినిపిస్తున్న నేపథ్యంలో, దీనికి సహకరి ంచిన అధికారుల పాత్రపై సమగ్ర విచారణ జరపా లని

స్థానిక ప్రజలు సామాజిక

వర్గాలు డిమాండ్

చేస్తున్నాయి.ఈ వ్యవహారంలో రెవెన్యూ శాఖ


అధికారులు నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం, విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ కనెక్షన్



మంజూరు చేయడం, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు అధికారులు నీటి కనెక్షన్ కల్పించడం వంటి అంశాలపై ఉన్నతస్థాయి దర్యాప్తు అవసరమని అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. ప్రభుత్వ భూమిపై నిర్మాణం జరిగినప్పటికీ, సంబంధిత శాఖల అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించారా లేదా అనే అంశాన్ని ప్రభుత్వం స్పష్టంచేయాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు. అదేవిధంగా, ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హైడ్రా కూడా ఈ వ్యవహారంపై దృష్టి సారించి, వాస్తవ పరిస్థితులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అన్ని శాఖల అధికారులపై సమానంగా ఉందని, అక్రమాలకు పాల్పడిన వారితో పాటు సహకరించిన అధికారు లపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటేనే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



# జులైలో శుభకార్యాలకు మంచిరోజులివే! - "ఆషాడం" ఆ రోజు నుంచే ప్రారంభం!



: హిందూ పంచాంగం ప్రకారం తెలుగు మాసాలలో "ఆషాఢ" మాసానికి ఒక ప్రతేక స్థానం ఉంది. ఈ మాసంలో శుభకార్యాలు జరగనప్పటికీ దైవారాధనకు ఎంతో విశిష్టమైనదిగా చెబుతారు. ఒకవైపు జప, తపాది ఆధ్యాత్మిక సాధనలకు, మరోవైపు ఆకాశంలో జరిగే అద్భుతమైన ఖగోళ మార్పులకు ఈ మాసం వేదికగా నిలుస్తోంది. పౌర్ణమి రోజు చంద్రుడు "పూర్వాషాఢ" లేదా "ఉత్తరాషాఢ" నక్షత్రంలో ఉండటం వల్ల ఈ మాసానికి ఆ పేరు వచ్చిందని చెబుతున్నారు జ్యోతిష్యులు డాక్టర్ శంకరమంచి శివశాయి శ్రీనివాస్. మరి, అంతటి విశిష్టమైన ఆషాడ మాసం ఎప్పటి నుంచి ప్రారంభమవుతుంది? జులైలో రానున్న పుణ్యతిథులు, శుభ ముహూర్తాల గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం.వర్ష రుతువుకు స్వాగతం పలికే జులై మాసంలో ఆకాశంలో గ్రహాల కదలికలు భూమిపై వాతావరణాన్ని, అలాగే మానవ జీవన విధానాన్ని ప్రభావితం చేస్తాయని చెబుతున్నారు జ్యోతిష్య పండితుడు శంకరమంచి శివశాయి శ్రీనివాస్. ఆధ్యాత్మిక సాధనకు అద్భుత కాలమైన ఈ మాసంలో చోటుచేసుకునే వివిధ సంఘటనల గురించి ఇప్పుడు చూద్దాం.ఈ నెలలోనే వ్యాస పూర్ణిమ జులై 29న వచ్చే 'వ్యాస పూర్ణిమ' కేవలం ఆధ్యాత్మిక పర్వదినం మాత్రమే కాదు, ఖగోళ అద్భుతంగానూ చెప్పుకోవచ్చంటున్నారు జ్యోతిష్యులు శ్రీనివాస్. వ్యాస పూర్ణిమకే మరొక పేరు 'గురు పూర్ణిమ'. ఆధ్యాత్మిపరంగా చూస్తే, వేదాలను నాలుగు భాగాలుగా విభజించి, అష్టాదశ పురాణాలను అందించిన వేదవ్యాసుని ఆరాధించే రోజుగా వ్యాస పూర్ణిమను జరుపుకొంటాం. అలాగే, ఈ రోజు నుంచే పరివ్రాజకులు చాతుర్మాస్య దీక్షను స్టార్ట్ చేస్తారు.ఖగోళ శాస్త్ర పరంగా చూస్తే, ఈ ఏడాది గురుపూర్ణిమ రోజు గురువు ఉచ్ఛ రాశిలో ఉండడం విశేషం. జ్యోతిష్యపరంగా, రవి-గురు గ్రహాల కలయిక అంటే సంపూర్ణ మౌఢ్యమి స్థితి. ఈ టైమ్?లో జప, ధ్యానాలు చేయడం వల్ల విశేషమైన మానసిక ప్రశాంతత లభిస్తుందంటున్నారు. ముఖ్యంగా గురు ధ్యానం చేయడం, గురువులకు నమస్కరించడం, వ్యాస పూజ మొదలైనవి శ్రేయస్సునిస్తాయని చెబుతున్నారు."పూజ" చేసేటప్పుడు నేల మీద కూర్చోకూడదంటారు ఎందుకు? - మరి ఎలా చేస్తే మ ఫలితాలు?దక్షిణాయన పుణ్యకాలం :జులైలో దక్షిణాయన పుణ్యకాలం ప్రారంభమవుతుంది. ఇది ఖగోళపరంగా జరిగే అతి పెద్ద ఘట్టం. జులై 17నాడు ఉదయం 11 గంటల 04 నిమిషాలకు సూర్య భగవానుడు నిరయణ రాశి చక్రంలో పునర్వసు నక్షత్రం 4వ పాదంతో పాటు కర్కాటక రాశిలోకి ప్రవేశం చేస్తాడు. దీనినే "కర్కాటక సంక్రమణం" అని పిలుస్తారు. ఉత్తరం వైపుగా ప్రయాణించే సూర్యుడు, ఈ రోజు నుంచి తన దిశను మార్చుకుని దక్షిణ దిశగా ప్రయాణించడం స్టార్ట్ చేస్తాడు. సూర్యుడు భూమధ్యరేఖకు దక్షిణంగా ప్రయాణించే ఈ ఆరు నెలల సమయాన్ని "దక్షిణాయనం"గా పేర్కొంటారు. ఉత్తరాయణం దేవతలకు పగలు అని, దక్షిణాయనం దేవతలకు రాత్రి టైమ్ అని శాస్త్రాలు చెబుతున్నాయి. అందుకే, ఈ కాలంలో పితృ దేవతల ఆరాధన, వ్రతాలు, దానధర్మాలు చేయడం వల్ల విశేషమైన పుణ్యఫలాలు లభిస్తాయని చెబుతున్నారు జ్యోతిష్యులు.గ్రగమన విశేషాలు :ఈ నెలలో ఆకాశంలో జరిగే గ్రహాల కదలికలు సమాజంపై, వాతావరణంపై స్పష్టమైన ప్రభావాన్ని చూపుతాయంటున్నారు. జులై 3వ తేదీన సూర్యుడు ఆర్ద్ర-4లోకి ప్రవేశించడం వల్ల వాతావరణంలో మార్పులు సంభవించి వానలు పడుతాయి. జులై 4న శుక్రుడు రవి క్షేత్రమైన సింహ రాశిలోకి, కుజుడు రోహిణి నక్షత్రంలోకి ఎంట్రీ ఇవ్వడం వల్ల రాజకీయాల్లో కీలక నిర్ణయాలు, ప్రజల్లో ఉత్సాహం పెరుగుతాయని చెబుతున్నారు జ్యోతిష్యులు శివశాయి శ్రీనివాస్.జులైలో ముఖ్యమైన పర్వదినాలు, శుభ ముహూర్తాలివే :జులై మాసంలో జప, ధ్యానాదులు ఆచరించడానికి విశేషమైన పర్వదినాలు చాలా ఉన్నాయని చెబుతున్నారు జ్యోతిష్య పండితుడు డాక్టర్ శంకరమంచి శివశాయి శ్రీనివాస్. వాటిల్లో కొన్నింటిని ఇప్పుడు చూద్దాం.సంకట హర చతుర్థి : జులై 3వ తేదీన విఘ్న నివారణకు గణపతి ఆరాధన చేసే "సంకట హర చతుర్థి" పర్వదినం వస్తోంది.యోగిని ఏకాదశి : జులై 10న ఆరోగ్య ప్రాప్తినిచ్చే "యోగిని ఏకాదశి" రానుంది.


ప్రదోష వ్రతం : పరమేశ్వరుని పూజకు అత్యంత పవిత్రమైన మాస శివరాత్రి, ప్రదోష వ్రతం జులై 12న వస్తుండగా, మళ్లీ జులై 26న ప్రదోష వ్రతం ఆచరించవచ్చు.

ఆషాఢం : ఆధ్యాత్మిక సాధనకు అనుకూల మాసమైన "ఆషాఢం" జులై 15న ప్రారంభం కానుంది.పూరీ రథయాత్ర : జులై 16న విశ్వనాథుడైన పూరీ జగన్నాథుని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పవిత్ర "రథయాత్ర" అత్యంత వైభవంగా మొదలవుతుంది.

తొలి ఏకాదశి : జులై 25న శ్రీమహావిష్ణువు

# అందరూ సమానమే అని చాటిచెప్పే 'మేల్‌మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం'- నెలసరి సమయంలోనూ అమ్మవారిని పూజించొచ్చు!





సృ ష్టికి మూలం ఆది పరాశక్తి. ఈ తల్లి దృష్టిలో అందరూ సమానమే! కులమత భేదాలు, స్త్రీ పురుష లింగ, వయో భేదాలు లేకుండా అందరినీ సమదృష్టితో ఆదరించే కరుణామయి. ఈ వాస్తవాన్ని అందరికీ చాటి చెప్పాలనే స్ఫూర్తితో రూపుదిద్దుకున్న ఆలయమే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం. ఎరుపు రంగు వస్త్రాలు ధరించి, నిరంతరం 'ఓం శక్తి' అంటూ అమ్మవారిని ధ్యానించే భక్తులతో ఎల్లప్పుడూ కిటకిటలాడుతుండే ఈ ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం ఎక్కడుంది?తమిళనాడు రాష్ట్రంలోని చెంగల్పట్టు జిల్లాలో మేల్ మరువత్తూర్ క్షేత్రం ఉంది. ఈ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి పీఠాన్ని బంగారు అడిగళార్ అనే స్వామిజి నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ఒకానొకప్పుడు ఈ క్షేత్రంలో 21 మంది సిద్ధపురుషులు జీవసమాధి పొందార ంట! అందుకే ఈ క్షేత్రానికి సిద్ధర్ క్షేత్రమని పేరు వచ్చింది.

**స్వయంభువుగా కొలువైన పరాశక్తి**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో ఆది పరాశక్తి సహస్రదళ పద్మంపై కొలువుదీరి భక్తులను అనుగ్రహిస్తోంది. భక్తుల సకల మనోభీష్టాలు నెరవేర్చడంతో పాటు ఆత్మజ్ఞానాన్ని కూడా ప్రసాదించే ఈ తల్లి కులమత భేదాలకు అతీతంగా అందరినీ సమానంగా అనుగ్రహి స్తుంది. దుర్గ, పార్వతి, సరస్వతి, మహాలక్ష్మి రూపాల్లో జగన్మాత పూజలందుకుంటున్న ఈ క్షేత్రంలో ఆదిపరాశక్తి స్వయంభువుగా కొలువై ఉండడం విశేషం.

**ఆలయ స్థల పురాణం**

ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశంలో ఒకప్పుడు పెద్ద వేప చెట్టు ఉండేది. కొన్ని రోజులకు వేప చెట్టు నుంచి పాలు కారుతుండేవి. స్థానికులు కొంతమంది ఆ పాలను రుచి చూస్తే అవి తియ్యగా ఉన్నాయి. అంతేకాదు ఆ పాలు సేవించిన వారికి దీర్ఘకాలిక అనారోగ్యాలు సైతం నయమయ్యాయంట! ఈ విషయం చుట్టుపక్కల ప్రాంతాలకు కూడా వ్యాపిం చడంతో భక్తులు తండోపతండాలుగా రావడం మొదలు పెట్టారు. వచ్చిన భక్తులు ఈ వేపచెట్టు పాలను తీర్థంగా స్వీకరిస్తూ, వేపచెట్టును పూజించడం మొదలు పెట్టారు.

**తుఫానుకు కూలిన వేపచెట్టు**

కొంతకాలానికి ఒక భయంకరమైన తుఫాను వచ్చి ఈ భారీ వేప చెట్టు వేళ్లతో సహా పెకిలించు కుని రావడంతో ఆ చెట్టుకింద భూగర్భంలో ఉన్న అమ్మవారి విగ్రహం బయట పడిందట!

**బంగారు అడిగళార్**

ఆ సమయంలో ఆ ప్రాంతంలో లెక్కల టీచర్?గా పనిచేస్తున్న బంగారు అడిగళార్ అనే వ్యక్తి దేవి రూపాన్ని ఆది పరాశక్తిగా గుర్తించి, ప్రతిష్ఠించి ఆరాధించి శాస్త్రోక్తంగా పీఠాన్ని స్థాపించి పూజలు ప్రారంభించారు. అప్పటి నుంచి భక్తులు దేవిని ఆరాధించడంతోపాటు బంగారు అడిగళార్?ను 'బంగారు అమ్మ' అని పిలుస్తూ భక్తితో సేవించసాగారు.

**ఆలయ విశేషాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి ధ్యానానికి ప్రతీక. జగన్మాత జ్ఞానముద్ర తో దర్శనమిచ్చే ఈ ఆలయ ప్రాంగణంలో నవగ్రహాల స్థానంలో సప్తకన్నియర్ పేరుతో పరాశక్తి పరివార దేవతలైన సప్తమాతృకల ఆలయం ఉంటుంది. ఇక్కడ ఆది పరాశక్తి స్వయంభువు అయినా, గణపతి స్థపతి తయారు చేసిన దేవి విగ్రహాన్ని కూడా భక్తులు దర్శించుకుంటారు.

**అందరికీ ఒకటే దర్శనం**

అమ్మవారి సమక్షంలో అందరూ సమానమే అని తెలపడానికి ఈ ఆలయంలో అందరికీ సర్వదం ర్శనమే ఉంటుంది. అలాగే కులమతాలతో సంబంధం లేకుండా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు అమ్మవారిని పూజించుకోవచ్చు.

**నెలసరి సమయంలోను పూజించవచ్చు**

సాధారణంగా మహిళలు నెలసరి సమయంలో దేవతారాధనకు, పూజకు దూరంగా ఉండటం సాధారణం. కానీ ఈ ఆలయంలో మహిళలు అమ్మవారిని నెలసరి సమయంలో కూడా పూజించవచ్చు.

**పూజోత్సవాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ ఆది పరాశక్తి ఆలయంలో ప్రతిరోజూ అభిషేకం, అర్చనలు జరుగుతాయి. ప్రతి మంగళవారం, అమావాస్య , పౌర్ణమి తిథుల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి.

**నిత్యాన్నదానం**

ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజూ నిత్యాన్నదానం జరుగుతుంది. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఇక్కడ అన్నప్రసాదాన్ని స్వీకరిస్తారు. అంతేకాదు ఈ దేవస్థానం ట్రస్టు తరఫున ఉచిత వైద్య సేవలు, విద్యా సేవలు నిర్వహిస్తున్నారు. మహిళలకు వృత్తి విద్యల్లో శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నారు.

**ఇరుముడి దీక్ష**

స్త్రీ పురుష భేదం లేకుండా ఎరుపు వస్త్రాలు ధరించి, శక్తి మాల దీక్షాధారణతో సమర్పించే ఇరుముడి ఉత్సవం చూసి తీరాల్సిందే!


**ఎలా చేరుకోవాలి?**

చెన్నై నుంచి చెంగల్పట్టు మార్గంలో ఉండే ఈ ఆలయానికి చేరుకోవడానికి మేల్ మరువత్తూర్ రైల్వే నుంచి ప్రైవేటు వాహనాల్లో చేరుకోవచ్చు. దర్శించినంత మాత్రాన్నే అభీష్టాలు నెరవేర్చే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రాన్ని మనం కూడా దర్శించి తరిద్దాం.

**ఓం శ్రీ మాత్రే నమః**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# సిగార్ గెలాక్సీ గుట్టు విప్పిన జేమ్స్ వెబ్: ధూళి పొరలను ఛేదించి కోట్ల నక్షత్రాల గుర్తింపు!



భూమికి సుమారు 1.2 కోట్ల కాంతి సంవత్సరాల దూరంలో ఒక వింత గెలాక్సీ ఉంది. దీన్ని 'వీ82 గెలాక్సీ' లేదా 'సిగార్ గెలాక్సీ' అని పిలుస్తారు. అంతరిక్షంలో అత్యంత వేగంగా నక్షత్రాలను ఉత్పత్తి చేసే 'స్టార్-ఫ్యాక్టరీ'గా దీనికి పేరుంది. నాసాకు చెందిన జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ ఈ గెలాక్సీపై 65 గంటల పాటు నిశితంగా పరిశీలనలు జరిపి, సుమారు 1.65 కోట్ల నక్షత్రాలను విజయవంతంగా గుర్తించింది.అయితే ఇది గెలాక్సీలోని మొత్తం నక్షత్రాల సంఖ్య కాదని, టెలిస్కోప్ విడివిడిగా గుర్తించగలిగిన నక్షత్రాలను మాత్రమే సూచిస్తుందని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. ఈ 1.65 కోట్లకు అదనంగా, మసకగా ఉండటం వల్ల టెలిస్కోప్ గుర్తించలేని నక్షత్రాలు ఇంకా ఎన్నో ఉన్నాయని వారు పేర్కొన్నారు.ఈ ఆవిష్కరణ ఎలా సాధ్యమైంది?: గతంలో హబుల్, స్పిట్జర్ టెలిస్కోప్‌లు కూడా వీ82 గెలాక్సీని పరిశీలించినప్పటికీ, అక్కడ దట్టంగా అలుముకున్న అంతరిక్ష ధూళి కారణంగా నక్షత్రాలను స్పష్టంగా చూడలేకపోయాయి. అయితే, ఆ ధూళిని సులభంగా దాటగల 'ఇన్‌ఫ్రారెడ్ కాంతి' ఆధారంగా పనిచేసే జేమ్స్ వెబ్ టెలిస్కోప్ ఈ అడ్డంకిని అధిగమించింది. ఇందులోని నియర్-ఇన్‌ఫ్రారెడ్ కెమెరా (చీ×=ఝఎ) లాంగ్ ఎక్స్‌పోజర్ ద్వారా గెలాక్సీ పొరలను చీల్చుకుంటూ వెళ్లి, అక్కడ దాగున్న లక్షలాది నక్షత్రాలను విడివిడి బిందువులుగా స్పష్టంగా ఆవిష్కరించింది.వాషింగ్టన్ విశ్వవిద్యాలయానికి చెందిన బెంజమిన్ విలియమ్స్ ప్రకారం, ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న విడి నక్షత్రాలను స్పష్టంగా గుర్తించడం ఇంతకు ముందెన్నడూ సాధ్యం కాలేదు. ఈ నక్షత్రాలన్నీ కలిసి వీ82 ఆవిర్భావం, పరిణామ క్రమాన్ని వెల్లడిస్తున్నాయి.మిల్కీ వే కంటే పది రెట్లు వేగం: ఈ వీ82 గెలాక్సీ, మన మిల్కీ వే (పాలపుంత) గెలాక్సీతో పోలిస్తే దాదాపు పది రెట్లు వేగంగా సరికొత్త నక్షత్రాలను ఏర్పరుస్తోంది. అయితే, ఈ వేగం ఎక్కువ కాలం కొనసాగే అవకాశం లేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.ఈ గెలాక్సీలో నక్షత్రాల పుట్టుకకు సంబంధించిన ఈ క్రియాశీల (ూవ్ఱఅజవ) దశ కొన్ని వందల కోట్ల సంవత్సరాల పాటు కాకుండా, కేవలం కొన్ని పదుల కోట్ల సంవత్సరాలు మాత్రమే కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు. ఎందుకంటే అక్కడ ఉన్న భారీ నక్షత్రాలు 'సూపర్‌నోవా'లుగా (నక్షత్రాల పేలుడు దశ) మారుతుండటం వల్ల, నక్షత్రాల ఉత్పత్తికి అవసరమైన వాయువు (గ్యాస్) అత్యంత వేగంగా గెలాక్సీ నుంచి బయటకు ప్రవహిస్తోంది.గెలాక్సీకి ఇరువైపులా (పైకి, కిందికి) వెలువడుతున్న రెండు భారీ ప్లూమ్‌లు (వాయు ధారలు) కూడా ఈ అలజడికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. వాటిలో డిస్క్‌కు దగ్గరగా అయనైజ్డ్ వాయువు, దూరంగా సూక్ష్మ ధూళి కణాలు ఉన్నాయి.ఈ పరిశోధన బృంద సభ్యురాలు క్రిస్టన్ మెక్‌క్విన్ అభిప్రాయం ప్రకారం, ఏ ఒక్క మిషన్ కూడా దీని పూర్తి చిత్రాన్ని ఆవిష్కరించలేదు. అందుకే జేమ్స్ వెబ్, హబుల్ టెలిస్కోప్‌ల డేటాను అనుసంధానిస్తూ ఈ గెలాక్సీ గతాన్ని, భవిష్యత్తును అర్థం చేసుకునే ప్రయత్నాలు సాగుతున్నాయి.

# వోక్స్‌వ్యాగన్ కొత్త లగ్జరీ కార్- ధర ఎంతో తెలుసా?




భారతీయ ప్రీమియం ూఖఉ మార్కెట్లోకి వోక్స్‌వ్యాగన్ ఇండియా సరికొత్త మోడల్?ను ప్రవేశపెట్టింది. కంపెనీ తన ఫ్లాగ్‌షిప్ మోడల్‌లో 'టైరూన్ లైఫ్' అనే కొత్త వేరియంట్‌ను అధికారికంగా విడుదల చేసింది. స్పోర్టీ లుక్ కంటే కూడా రోడ్డుపై మరింత సింప్లిసిటీ, ప్రాక్టికాలిటీని (సౌకర్యాన్ని) ఇష్టపడే కస్టమర్లను దృష్టిలో ఉంచుకుని ఈ వేరియంట్‌ను ప్రత్యేకంగా రూపొందించారు. అయితే టాప్ మోడల్ ఆర్-లైన్ (=-ూఱఅవ) 7-సీటర్‌గా వస్తుండగా, ఈ కొత్త టైరూన్ లైఫ్ వేరియంట్ మాత్రం 5-సీటర్ ఆప్షన్‌తో మాత్రమే లభిస్తుంది.ధర ఎంతంటే?: కంపెనీ దీని ధరను రూ. 41.99 లక్షల (ఎక్స్-షోరూమ్)గా నిర్ణయించింది. ఇది టాప్-ఎండ్ మోడల్ అయిన 'ఆర్-లైన్' (=-ూఱఅవ) వేరియంట్ కంటే ఏకంగా రూ. 5 లక్షలు తక్కువ. ధర పరంగా తక్కువగా ఉన్నప్పటికీ, ఈ లైఫ్ వేరియంట్ కూడా టాప్ ఎండ్ 'ఆర్-లైన్' మోడల్ మాదిరిగానే పటిష్టమైన బిల్డ్ క్వాలిటీ, ప్రీమియం ఫీచర్లు, పవర్‌ఫుల్ ఎఅందిస్తుంది.ఛత్రపతి శంభాజీనగర్‌లో తయారీ: వోక్స్‌వ్యాగన్, మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్?లో ఉన్న తన ప్లాంట్‌లో టైరాన్ చేస్తోంది.ఎక్స్?టీరియర్ డిజైన్: టైరూన్ లైఫ్ మోడల్‌లో వోక్స్‌వ్యాగన్ తన సరికొత్త డిజైన్ లాంగ్వేజ్‌ను ఉపయోగించింది. ఇది స్పోర్టీ లుక్?లో ఉండే 'ఆర్-లైన్' కంటే చాలా క్లాసిక్, సింపుల్ అండ్ హుందాగా ఫ్రంట్ లుక్: కారు ముందు భాగంలో స్లీక్ ఎల్‌ఈడీ (ూహెడ్‌లైట్స్ ఉన్నాయి. ఇవి కారు వెడల్పు పొడవునా సాగే పూర్తి స్థాయి ఎల్‌ఈడీ లైట్ బార్‌తో కనెక్ట్ అయి ఉంటాయి. ఈ లైట్ బార్ మధ్యలో ఉండే ఇల్యూమినేటెడ్ 'లోగో కారుకు మరింత ప్రీమియం లుక్‌ను ఇస్తుంది.బోల్డ్ బంపర్: బంపర్‌లో అడ్డంగా ఉండే స్లాట్లతో కూడిన వెడల్పాటి ఎయిర్ డ్యామ్ ఉంది. ఇది ఈ ూఖఎకి ఒకే సమయంలో పవర్‌ఫుల్ అండ్ ఎలిగెంట్ లుక్‌ను తెస్తుంది.సైడ్ ప్రొఫైల్: సైడ్ నుంచి చూసినప్పుడు ఈ రెగ్యులర్ టైరూన్ పొడవుగా, నిటారుగా ఉండే ూఖఎ సిల్హౌట్‌తో కనిపిస్తుంది. దీనికి స్పష్టమైన షోల్డర్ లైన్స్, స్క్వేర్ వీల్ ఆర్చెస్, రూఫ్ రైల్స్, సూక్ష్మమైన బాడీ క్లాడింగ్ ఉన్నాయి. ఈ డిజైన్ ఎలిమెంట్స్ అన్నీ కలిసి కి మరింత దృఢమైన, ఆకర్షణీయమైన రూపాన్ని ఇస్తాయి.ఇంటీరియర్ ఑ ఫీచర్లు: దీని క్యాబిన్ 'టైరాన్ లైఫ్ ఆర్-లైన్' ) మాదిరిగానే ఉంటుంది. అయితే ఇందులో 'ఆర్' (=) శ్రేణికి సంబంధించిన కొన్ని ప్రత్యేక బ్యాడ్జ్‌లు, స్పోర్టీ ఎలిమెంట్స్ మాత్రం కనిపించవు. ఈ వాహనంలో 15-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 10.25-అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, పనోరమిక్ సన్‌రూఫ్, త్రీ-జోన్ క్లైమేట్ కంట్రోల్, పవర్డ్ ఑ వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, 360-డిగ్రీ కెమెరా, 9 ఎయిర్‌బ్యాగ్‌లు, లెవల్ 2 వంటి అనేక ఫీచర్లను అందించారు.

# ఆదివాసుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ



**ఇల్లందు న్యూస్ :-** ఆదివాసి సమస్యలపై తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదివారం కలిసి సమస్యలను చర్చించినట్లు తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఈసం నరసింహారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న ఆదివాసి సమస్యలపై, ఆదివాసులకు జరుగుతున్న రిజర్వేషన్ల దోపిడీపై ఏజెన్సీలో వలసవాదుల దోపిడీలపై సీఎం ముఖ్యమంత్రి తో చర్చించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఆదివాసి చట్టాలు హక్కులు నిర్వీర్యం అయిపోతున్నాయని, వాటిని కాపాడాలని సీఎం రేవంత్ రెడ్డికి మనవి చేసినట్లు ఆయన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డిని పోడు భూముల కు పట్టాలు ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. జీవో నెంబర్ 3 పరిధిలో కొత్త చట్టం తీసుకురావాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో వర్షాకాలంలో వైద్య సదుపాయాలు లేక ఆదివాసి మహిళ గర్భిణీలు వర్షాకాల సమయంలో దాదాపు 40, 50 మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఏజెన్సీలో భూకబ్జాలు విపరీతంగా పెరిగిపోయాయని, ఆదివాసి ప్రాంతాలను రక్షించే నాయకులు ఎవరు సమర్థవంతంగా పనిచేయడం లేదని, తక్షణమే చర్య తీసుకొని ఎస్టీ కమిషన్ ని వేయాలని, మా ప్రాంతాలను కాపాడాలని 1/70 చట్టం నిర్వీర్యమైపోయిందని, పిసా చట్టాన్ని అధికారులు ఖచ్చితంగా అమలు పరచడం లేదని, రెవెన్యూ అధికారులు గిరిజనేతరులకు ఆదివాసుల భూములను కట్టబెడుతున్నారని, వీటిని అడ్డుకట్ట వేసే ఆదివాసి ప్రజాప్రతినిధులు లేకపోవడం మాకు చాలా బాధాకరమని ముఖ్యమంత్రి కి విన్నవించడం జరిగిందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి తప్పకుండా తమ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఈసం నరసింహారావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఆర్టీసి లో కార్మికుల శ్రేయస్సు కు ఐక్య పోరాటాలు అవసరం వీ.ఎస్ రావు



**ఇల్లందు న్యూస్:-** స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు) ఇల్లందు డిపో 2వ మహాసభ స్థానిక సీటు ఆఫీసు ఏలూరి లక్ష్మీనారాయణభవన్లో ఆదివారం ఐ. వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ మహా సభకు ముఖ్య అతిథులుగా ఎస్డబ్ల్యూఎఫ్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ఎస్ రావు , డిప్యూటీ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ జి. లింగమూర్తి ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిఐటియు కార్యదర్శి కామ్రేడ్ ఏ. జే రమేష్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ సయ్యద్ అబ్బాస్ నబీ పాల్గొని ప్రసంగించారు. ఆర్టీసీ పరిరక్షణ కోసం సిఐటియు ఐక్య పోరాటాలు నిర్వహిస్తున్నదని,ఐక్య పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని వారు తెలిపారు.తొలుత కార్యదర్శి నివేదికను జే.యు. చారి ప్రవేశ పెట్టారు.

# ఇల్లందు సింగరేణి కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా తాడిచెర్ల -2 బ్లాక్ సాధన విజయోత్సవాలు





**ఇల్లందు న్యూస్ :-** ఇల్లందు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్కమ్యూనికేషన్ విభాగముఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో ఆదివారంతాడిచెర్ల--2 బొగ్గు బ్లాక్ సాధన విజ యోత్సవాలు ఘనంగా జరిగాయి.తాడిచెర్ల--2 బొగ్గు బ్లాక్ను కేంద్ర ప్రభుత్వం మైనింగ్ లీజ్ మంజూరు చేయడం పట్ల సిం గరేణి సంస్థ వ్యాప్తంగా నిర్వహిస్తున్న విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం ఇల్లందు ఏరియాలో ఘనంగా విజయో త్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇల్లందు ఏరియాలోని కోయ గూడెం ఓసీపీ, జేకే--5 ఓసీపీ, ఏరియా వర్క్షాప్, ఏరియా హాస్పిటల్, సెక్యూరిటీ విభాగం తదితర శాఖల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అధికారులు, ఉద్యోగులు, కాం ట్రాక్ట్ కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని ఒకరికి ఒకరు స్వీట్లు, మిఠాయిలు తినిపించుకుని విజయోత్సవాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య అధ్యక్షత వహించగా, సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంక టేశ్వర్లు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సహకారం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ, సింగరేణి చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ల సమర్థ నాయకత్వం, సింగరేణి డైరెక్టర్ల బృందం సమిష్టి కృషి ఫలితంగానే సింగరేణికి తాడిచెర్ల--2 బొగ్గు బ్లాక్ను కేంద్ర ప్రభుత్వం మైనింగ్ లీజ్ మంజూరు చేసిందని తెలిపారు. తాడిచెర్ల--2 బొగ్గు బ్లాక్లో సుమారు 434 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు, 300 మిలియన్ టన్నుల వెలికితీత సామర్థ్యం ఉండగా, సంవత్సరానికి సుమారు 6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేపట్టే అవకాశం ఉందన్నారు. ఈ గనికి సుమారు 45 సంవత్సరాల గని జీవితం ఉండనున్నదని, ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 2,000 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు సింగరేణి సంస్థ భవిష్యత్ అభివృద్ధికి, తెలంగాణ పారిశ్రామిక ప్రగతికి కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.అనంతరం తాడిచెర్ల--2 బొగ్గు బ్లాక్కు సంబంధించిన ప్రత్యేక కరపత్రాలను చదివి అందరికీ వినిపించారు. తాడిచెర్ల--2 బొగ్గు బ్లాక్కు మైనింగ్ లీజ్ మంజూరు కావడం సింగరేణి సంస్థ చరిత్రలో మరో మైలురాయిగా నిలిచిందని, రాష్ట్ర ప్రభుత్వ సహకారం, సింగరేణి యాజమాన్యం కృషితో సంస్థ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు, కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం జి. రామస్వామి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.సి.ఆర్.బి. ప్రసాద్ రావు, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, డీజీఎం (ఐఈ) శ్రీ ప్రభాకర్ రావు, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె. సారయ్య , ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె. వెంకటేశ్వర్లు , అధికారుల సంఘం నాయకులు బోడ నాగేశ్వరరావు , ఇతర అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాశిఫలాలు 12 జూలై 2026: ఈరోజు వృద్ధి యోగం ప్రభావంతో మేషం, ధనస్సు సహా ఈ 5 రాశులకు విజయావకాశాలు




జ్యోతిష్యశాస్త్రం ప్రకారం ఆదివారం రోజున చంద్రుడు వృషభ రాశిలో సంచారం చేయనున్నాడు. ఇదే సమయంలో ద్వాదశ రాశులపై ఆర్ద్ర నక్షత్ర ప్రభావం ఉంటుంది. మరోవైపు వృద్ధి, ధ్రువ యోగాలు ఏర్పడనున్నాయి. ఇదే సమయంలో సూర్య గ్రహ స్థానం బలపడుతుంది. ఈ నేపథ్యంలో వృషభం, వృశ్చికం సహా ఈ 5 రాశుల వారికి మెరుగైన ఫలితాలు రానున్నాయి. ఈ సందర్భంగా మేషం నుంచి మీన రాశుల వారికి ఏ మేరకు శుభ ఫలితాలు రానున్నాయి, ఎవరికి అశుభ ఫలితాలు రానున్నాయనే ఆసక్తికరమైన విషయాలను ప్రముఖ పండితులు "ఆచార్య క్రిష్ణ దత్త శర్మ" మాటల్లో తెలుసుకుందాం.

మేష రాశి వారికి ఈరోజు ప్రత్యేక ఫలితాలొచ్చే అవకాశం ఉంది. మీ ఆర్థిక పరిస్థితి మెరుగుపడొచ్చు. మీరు చేసే పనులన్నింటిలో మెరుగైన ఫలితాలు రానున్నాయి. మీ కుటుంబంలో వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. వ్యాపారులు మంచి లాభాలు పొందే అవకాశాలున్నాయి. మీరు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు.మీ కష్టానికి తగిన ఫలితాలు రానున్నాయి. మీ ఆదాయం పెరిగే అవకాశం ఉంది. మీ ప్రేమ జీవితంలో సంతోషంగా ఉంటుంది. మీ భాగస్వామితో బలమైన బంధాన్ని ఏర్పరచుకుంటారు. కెరీర్ పరంగా పురోగతి లభించనుంది. మీ ఆరోగ్యం మెరుగుపడుతుంది.


వృషభ రాశి వారికి ఈరోజు శుభ ఫలితాలు రానున్నాయి. మీరు కొత్త వ్యాపార ఒప్పందాలను పొందే అవకాశం ఉంది. పెండింగ్ పనులన్నీ తిరిగి ప్రారంభించే అవకాశం ఉంది. మీ పనులన్నీ సకాలంలో పూర్తవ్వొచ్చు. విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణిస్తారు. మీకు మనశ్శాంతి లభిస్తుంది.ఈరోజు మీరు పెట్టిన పెట్టుబడులకు మంచి రాబడి పొందే అవకాశం ఉంది. మీ ఆర్థిక పరిస్థితి బలపడుతుంది. వ్యాపారులకు మెరుగైన ఫలితాలొచ్చే అవకాశం ఉంది. ఉద్యోగులకు కార్యాలయంలో వాతావరణం అనుకూలంగా ఉంటుంది. నిరుద్యోగులకు ఉద్యోగం గురించి శుభవార్తలు వినిపిస్తాయి.

మిథున రాశి వారికి ఈరోజు మిశ్రమ ఫలితాలు రానున్నాయి. మీరు చేసే పనుల్లో ఒడిదుడుకులు ఎదురవుతాయి. కాబట్టి చాలా జాగ్రత్తగా ఉండాలి. మీ పనులు ఆలస్యం కావొచ్చు. ఉద్యోగులు కార్యాలయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మీ కుటుంబ జీవితంలో వాతావరణం ప్రతికూలంగా ఉంటుంది.మరోవైపు విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలంటే మరింత కష్టపడాలి. మీ ప్రేమ జీవితంలో సంతోషంగా గడపాలంటే చాలా జాగ్రత్తగా ఉండాలి. మీ భాగస్వామితో ఎలాంటి వివాదాలు లేకుండా చూసుకోవాలి. మీరు చేసే పనులన్నింట్లో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు.

కర్కాటక రాశి వారికి ఈరోజు ప్రారంభంలో సానుకూల ఫలితాలు రానున్నాయి. మీరు కొన్ని శుభవార్తలు వినే అవకాశం ఉంది. ఈరోజంతా మీరు చాలా సంతోషంగా ఉంటారు. ఉద్యోగులకు కార్యాలయంలో పనిభారం ఎక్కువగా ఉంటే, దాని నుంచి ఈరోజు కొంత ఉపశమనం లభిస్తుంది.వ్యాపారులకు పరిస్థితులు మెరుగుపడే అవకాశాలున్నాయి. మీరు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. మీ కుటుంబ జీవితంలో సంతోషంగా ఉంటుంది. మీరు రుచికరమైన ఆహారాన్ని ఆస్వాదిస్తారు.

# అఫాసియా సమస్య అంటే ఏమిటి.. ఇది ఎందుకు వస్తుంది.. తగ్గాలంటే ఏం చేయాలి..?

మెదడుకు సంబంధించిన భాషా సామర్థ్యాలను ప్రభావితం చేసే నాడీ సంబంధిత రుగ్మతల్లో అఫాసియా ఒకటి. ఈ సమస్య ఉన్నవారికి మాట్లాడటం, ఇతరులు చెప్పింది అర్థం చేసుకోవడం, చదవడం లేదా రాయడం కష్టంగా మారుతుంది. అయితే ఇది వ్యక్తి తెలివితేటలను ప్రభావితం చేయదని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పక్షవాతం (స్ట్రోక్) వచ్చిన తర్వాత ఈ సమస్య ఎక్కువగా కనిపించినప్పటికీ, మెదడు గాయాలు, బ్రెయిన్ ట్యూమర్లు, ఇన్ఫెక్షన్లు లేదా కొన్ని నాడీ క్షీణత వ్యాధుల వల్ల కూడా అఫాసియా వచ్చే అవకాశం ఉంది. అఫాసియా ప్రారంభ దశలో చాలామంది గమనించని ముఖ్యమైన లక్షణం సరైన పదాలు గుర్తుకు రాకపోవడం. మాట్లాడేటప్పుడు వస్తువుల పేర్లు చెప్పలేకపోవడం, ఒక పదానికి బదులుగా మరో తప్పు పదాన్ని ఉపయోగించడం లేదా పదేపదే ఆగుతూ మాట్లాడటం వంటి మార్పులు కనిపిస్తాయి. వీటిని సాధారణ మతిమరుపుగా భావించి నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం అవసరం.లక్షణాలు ఇవే..ఈ సమస్య ఉన్నవారికి ఇతరులు చెప్పింది అర్థం చేసుకోవడంలో కూడా ఇబ్బందులు ఎదురవుతాయి. సంభాషణ సమయంలో అయోమయానికి



గురికావడం, ఒకే విషయాన్ని మళ్లీ మళ్లీ చెప్పమని అడగడం లేదా సాధారణ సూచనలను కూడా సరిగా అర్థం చేసుకోలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అఫాసియా ప్రభావం చదవడం, రాయడంపైనా ఉంటుంది. వార్తాపత్రికలోని కథనాలు, మొబైల్ సందేశాలు లేదా రోడ్డు సూచిక బోర్డులపై ఉన్న సమాచారాన్ని అర్థం చేసుకోవడం కష్టంగా అనిపిస్తుంది. అలాగే ఇంతకుముందు సులభంగా రాయగలిగిన వ్యక్తి అకస్మాత్తుగా సరైన వాక్యాలు రాయలేకపోవడం, తెలిసిన పదాల స్పెల్లింగ్ మర్చిపోవడం లేదా సందేశాలు రాయడంలో ఇబ్బంది పడడం వంటి సమస్యలు తలెత్తుతాయి.ఏం చేయాలి.. అఫాసియాలో మరో ముఖ్యమైన లక్షణం అసంపూర్ణంగా లేదా అర్థం కాని విధంగా మాట్లాడటం. వాక్యాలు సరిగా నిర్మించలేకపోవడం, మాటల్లో పొంతన లేకపోవడం లేదా భావాన్ని స్పష్టంగా వ్యక్తం చేయలేకపోవడం జరుగుతుంది. ముఖ్యంగా ఈ లక్షణాలు ఒక్కసారిగా ప్రారంభమైతే, ముఖ్యంగా స్ట్రోక్ కారణంగా వచ్చిన అఫాసియాలో, దాన్ని వైద్య అత్యవసర పరిస్థితిగా పరిగణించాలి. వెంటనే చికిత్స ప్రారంభిస్తే కోలుకునే అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. మాట్లాడటంలో లేదా భాషను అర్థం చేసుకోవడంలో ఇబ్బందులు వృద్ధాప్యంలో సహజంగా వచ్చే మార్పులు కావని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రారంభ దశలోనే సమస్యను గుర్తించి న్యూరాలజికల్ పరీక్షలు చేయించుకోవడం, అవసరమైన స్పీచ్ అండ్ లాంగ్వేజ్ థెరపీ తీసుకోవడం ద్వారా చాలా మంది తమ కమ్యూనికేషన్ సామర్థ్యాన్ని గణనీయంగా మెరుగుపరుచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.


# మగవారికి పొట్ట దగ్గర, మహిళలకు తొడల వద్ద కొవ్వు ఎందుకు పేరుకుపోతుంది? తగ్గేందుకు పాటించాల్సిన డాక్టర్ చిట్కాలు!

ఈ రోజుల్లో చాలా మంది అధిక బరువు సమస్యతో సఫర్ అవుతున్నారు. ముఖ్యంగా పొట్ట, తొడలు, హిప్స్, చేతులు, నడుము భాగంలో కొవ్వు పేరుకుపోతుంది. ఒక్కసారి కొవ్వు పేరుకుపోతే దాన్ని కరిగించడం చాలా కష్టం. కొవ్వు పేరుకుపోవడం వల్ల శరీర ఆకృతి పాడవుతుంది. దీంతో చాలా మంది మహిళలు, పురుషులు ఇబ్బంది పడుతుంటారు. అధిక బరువు ఈ రోజుల్లో అందరినీ తీవ్రంగా వేధిస్తున్న సమస్య. బరువును అదుపులో ఉంచుకోవడం చాలా మందికి ఒక పెద్ద సవాలుగా మారింది. అయితే మహిళలు, పురుషుల శరీరంలో బరువు పెరిగే విధానం వేర్వేరుగా ఉంటుంది. పురుషుల్లో కొవ్వు ఎక్కువగా పొట్ట, చేతులు, నడుము భాగంలో చేరుతుంది. కానీ మహిళల్లో ఇది కొంత భిన్నంగా ఉంటుంది. మహిళల శరీరంలో పొట్టతో పాటు తొడలు, పిరుదుల భాగంలో కొవ్వు ఎక్కువగా పేరుకుపోతుంది. చాలా మంది మహిళలు ఈ తొడలు, పొట్ట, హిప్స్ కొవ్వు వల్ల తీవ్రంగా ఇబ్బంది పడుతుంటారు. స్త్రీ, పురుషుల శరీరంలో ఈ కొవ్వు ఎంత వేగంగా పేరుకుపోతుందో అంత తేలికగా కరిగిపోదు. మహిళలు, పురుషుల్లో ఎందుకు వేర్వేరు భాగాల్లో కొవ్వు పేరుకుపోతుంది? కొవ్వు కరిగేందుకు పాటించాల్సిన చిట్కాలు గురించి డాక్టర్ బృందా ఎమ్ ఎస్ (సీనియర్ కన్సల్టెంట్ - ఇంటర్నల్ మెడిసిన్, ఆస్టర్ సిఎమ్ఐ హాస్పిటల్, బెంగళూరు) పూర్తి వివరాలు అందించారు.దీనికి పొట్ట, పేగుల మధ్య ఉండే ఖాళీ స్థలమే కారణం. ఈ ఖాళీ ప్రదేశంలో కొవ్వు చాలా సులభంగా చేరిపోతుంది. శరీరంలోని మిగతా భాగాలతో పోలిస్తే, పొట్ట భాగంలో కొవ్వు చాలా వేగంగా నిల్వ అవుతుంది. దీనికి అక్కడ తగినంత స్థలం దొరకడం వల్ల, కొవ్వు నెమ్మదిగా ఆ గ్యాప్లో సర్దుకుపోతుంది. ఈ పొట్ట కొవ్వును కరిగించడం చాలా కష్టం. దీనిని తగ్గించాలంటే ఎక్కువ వర్కౌట్ చేయడంతో పాటు డైట్ కంట్రోల్ చేయడం చాలా ముఖ్యం. ఈ ఖాళీ స్థలంలో కొవ్వు పెరిగే కొద్దీ పొట్ట ముందుకు రావడం మొదలవుతుంది. మహిళల్లో లోయర్ బాడీ (శరీరం కింది భాగం) లో కొవ్వు ఎక్కువగా



చేరడానికి జన్యుపరమైన లోపాలు (+వంశ ఎవటవమం) ఒక ముఖ్యమైన కారణం. ఈ జన్యు లోపం వల్లే తొడలు మరియు కాళ్ళ భాగంలో కొవ్వు ఎక్కువగా పేరుకుపోతుంది. అలాగే, కొంతమంది మహిళల్లో ఇన్సులిన్ హార్మోన్ ఎక్కువగా ఉత్పత్తి అవ్వడం వల్ల కూడా లోయర్ బాడీలో ఫ్యాట్ ఎక్కువగా డిపాజిట్ అవుతుంది. 40 సంవత్సరాల వయసు దాటిన తర్వాత చాలా మంది మహిళలు తమ నడుము కింది భాగం (హిప్స్), తొడలు, లోయర్ బాడీలో కొవ్వు ఎక్కువగా పేరుకుపోవడాన్ని గమనిస్తూ ఉంటారు. శరీరంలో వచ్చే ఈ మార్పు చాలా సాధారణమైంది.ఇది ముఖ్యంగా హార్మోన్ల మార్పులు, మెటబాలిజం (జీవక్రియ) మందగించడం, జీవనశైలి అలవాట్ల వల్ల జరుగుతుంది. 30 ఏళ్ల చివర్లో, 40 ఏళ్ల ప్రారంభంలో, మహిళలు పెరిమెనోపాజ్ (మెనోపాజ్కు ముందు దశ), మెనోపాజ్ దశకు చేరుకునే క్రమంలో శరీరంలో ఈస్ట్రోజెన్ హార్మోన్ స్థాయిలు హెచ్చుతగ్గులకు లోనవుతూ, క్రమంగా తగ్గుతాయి.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజాసేవలో ముందుకు



**ఆమనగల్, జూలై 12 :** ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం దైవ ఆశీస్సులు కోరుతూ మాజీ జడ్పీటీసీ శ్రీ పాతి శ్రీనివాసరెడ్డి, ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, కల్వకుర్తి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్ ఆదివారం మైసిగండి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేసి రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకుల ఆశీర్వాదం తీసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దర్శనం అనంతరం ఆలయ విశిష్టతను కొనియాడిన నాయకులు ప్రజలందరూ ధార్మిక విలువలను పాటిస్తూ సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.

## మృతుని కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, జూలై 12 :** కల్వకుర్తి మున్సిపాలిటీ పద్మశ్రీ నగర్ కాలనీలో నివసిస్తున్న హనుమత్ శ్రీను అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆదివారం తక్షణ సహాయం కింద మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మూడవ వార్డు కౌన్సిలర్ రాములు నాయక్, మాజీ కౌన్సిలర్ నూనె యాదమ్మ, శ్రీనివాస్ యాదవ్, మధు రాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా టిప్పర్ పట్టివేత



**కల్వకుర్తి, జూలై 12 :** అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని కల్వకుర్తి ఎస్ఐ కురుమూర్తి హెచ్చరించారు. శనివారం రాత్రి దాసర్లపల్లి గ్రామం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను రఘుపతిపేట్ పరిధిలోని రామగిరి వద్ద పోలీసులు పట్టుకున్నారు. అనంతరం వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి, డ్రైవర్ మరియు యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై ఎలాంటి రాజీ లేకుండా చర్యలు కొనసాగుతాయని, ప్రజలు కూడా ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఐఆర్‌ను గడువులోగా పూర్తి చేయాలి తహసీల్దార్ యాకన్న



**ఎలిగేడు, జూలై 12 :** ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని బిఎల్వోలకు తహసీల్దార్ యాకన్న ఆదేశించారు. ఆదివారం ఆయన ఎలిగేడు మండలంలోని నర్సాపూర్, రాములపల్లి, ముప్పిరితోట, ధూళికట్ట, లాలపల్లి గ్రామాల్లో పర్యటించి ఎస్ఐఆర్ అమలు తీరును పరిశీలించారు. ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేసి, వాటిని నింపి తిరిగి బిఎల్వోలకు సమర్పించాలని సూచించారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు జాబితా నుండి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిపిఓ అనిల్ కుమార్, బిఎల్వోలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాములపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**ఎలిగేడు, జూలై 12 :** ఎలిగేడు మండలంలోని రాములపల్లి గ్రామంలో ఈజీఎస్ నిధులతో రూ.5 లక్షల వ్యయంతో పోచమ్మ గుడి వద్ద సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ పనులను గ్రామ సర్పంచ్ సిద్ది తిరుపతి యాదవ్ శుభారంభం చేశారు. గ్రామ ఇలవేల్పు పోచమ్మ ఆలయానికి కొన్నేళ్ల తర్వాత రోడ్డు మంజూరు చేసినందుకు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి దిశగా ఈజీఎస్ నిధులు వినియోగించడం ప్రజలకు ఎంతో ఉపయుక్తమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విద్యాలత--విజయ్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నెహ్రూ నగర్ ఎంపీపీ పాఠశాలలో ఉచిత క్యాన్సర్ శిబిరం

**-ఎంపీ బైరెడ్డి శబరి**




**నందికొట్కూరు, జూలై 12 :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం నెహ్రూ నగర్ ఎంపీపీ పాఠశాలలో ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, రాయలసీమ ఫౌండేషన్ సహకారంతో ఉచిత క్యాన్సర్ శిబిరం నిర్వహించారు. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో బసవతారం హాస్పిటల్ సహకారంతో గ్రామ ప్రజలకు రూ.15 వేల విలువైన క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం ముందస్తు పరీక్షలు తప్పనిసరి అని, ఆరోగ్యకరమైన జీవనం గడపాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకరించారని ఎంపీ శబరి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, రూరల్ సీఐ టి. సుబ్రహ్మణ్యం, మురళి రెడ్డి, ఇతర టిడిపి నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు





**నంద్యాల, జూలై 12 :** జిల్లా వ్యాప్తంగా నేరాలను అరికట్టేందుకు, మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా ఆదివారం తెల్లవారుజామున పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాల మేరకు ప్రత్యేక బలగాలతో అనుమానాస్పద వ్యక్తులు, రౌడీషీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. సరైన ధ్రువపత్రాలు లేని మోటార్ సైకిళ్లు, ఆటోలు స్వాధీనం చేసుకోవడంతో పాటు నాటు సారాయి, అక్రమ మద్యం స్వాధీనం చేసి కేసులు నమోదు చేశారు. నందికొట్కూరు టౌన్ పరిధిలోని శికారిపేట, ఆత్మకూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, పద్మావతి నగర్, బ్రాహ్మణకొట్కూరు పరిధిలోని దామగట్ల, నంద్యాల తాలూకా పరిధిలోని పెద్దకొట్టాల, సుగాలిమెట్ట, వెలుగోడు పరిధిలోని బోయిరేవుల గ్రామాల్లో పోలీసులు ఇళ్లను, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలీసు అధికారులు మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, ముఖ్యంగా యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే డయల్ 112 లేదా 100కు సమాచారం ఇవ్వాలని, వివరాలు రహస్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సంబంధిత ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, పెద్ద సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉండాలంటే కేవలం స్కిన్ కేర్ ఉత్పత్తులు సరిపోవు.. ఇవి కూడా అవసరమే..




చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉండాలంటే కేవలం ఖరీదైన స్కిన్‌కేర్ ఉత్పత్తులు వాడటం మాత్రమే సరిపోదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చర్మంపై రాసుకునే క్రీములు, సీరమ్‌లతోపాటు రోజువారీ ఆహారంలో ఉండే పోషకాలు కూడా చర్మ ఆరోగ్యంపై కీలక ప్రభావం చూపుతాయి. సరైన పోషకాహారం చర్మానికి లోపలి నుంచి పోషణ అందించి సహజమైన మెరుపును తీసుకురావడంలో సహాయపడుతుంది. ఇటీవలి పరిశోధనల ప్రకారం మనం తీసుకునే ఆహారం శరీరంలోని వాపు (ఇన్‌ఫ్లమేషన్) స్థాయిని, అలాగే చర్మ రక్షణ పొర (స్కిన్ బ్యారియర్) పనితీరును ప్రభావితం చేస్తుంది. ఈ రెండు అంశాలు చర్మ ఆరోగ్యం, తేమ, మృదుత్వం, కాంతిపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. అందుకే స్కిన్‌కేర్‌తోపాటు సమతుల్యమైన ఆహారానికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. సార్డిన్స్ చేపలు, అవకాడో..చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సార్డిన్స్ చేపలు, అవకాడో కలయిక ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెబుతున్నారు. సార్డిన్స్‌లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు (ఇపీఏ, డీహెచ్ఏ) సమృద్ధిగా ఉండటంతో ఇవి శరీరంలోని వాపులను తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా చర్మ కణాల ఆరోగ్యానికి అవసరమైన ప్రోటీన్, విటమిన్-డి, సెలీనియం కూడా ఇందులో లభిస్తాయి. అవకాడోలో ఉండే ఆరోగ్యకరమైన మోనో అన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు చర్మ రక్షణ పొరను బలపరచడంలో సహాయపడతాయి. దీంతో చర్మం తేమను ఎక్కువసేపు నిల్వ చేసుకుని పొడిబారకుండా ఉంటుంది. అలాగే ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు కాలుష్యం, సూర్యకిరణాలు వంటి పర్యావరణ ప్రభావాల నుంచి చర్మ కణాలను రక్షించడంలో దోహదపడతాయి. చర్మం బిగుతుగా, మృదువుగా, కాంతివంతంగా కనిపించేందుకు కూడా ఇవి ఉపయోగపడతాయి. చర్మ రక్షణ వ్యవస్థ బలోపేతం..సార్డిన్స్, అవకాడో కలయిక ఒకే సమయంలో శరీరంలోని వాపును నియంత్రించడంతోపాటు చర్మ రక్షణ వ్యవస్థను బలోపేతం చేసే పోషకాలను అందిస్తుంది. అందుకే చర్మ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే వారు ఈ ఆహారాలను తమ డైట్‌లో చేర్చుకోవడం ప్రారంభించాలి. అయితే ఒక్క ఆహారం తిన్నంత మాత్రాన రాత్రికి రాత్రే చర్మం మెరుస్తుందని భావించకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం, తగినంత నీరు తాగడం, సరైన నిద్ర, వ్యాయామం వంటి ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ద్వారా మాత్రమే చర్మం దీర్ఘకాలంలో ఆరోగ్యంగా, సహజమైన కాంతితో కనిపించే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు.

# బ్రేక్‌ఫాస్ట్ లేదా స్నాక్స్‌లా పనిచేసే అద్భుతమైన పోషకాహారం ఇది.. ఎలా తయారు చేయాలంటే..

ఉదయాన్నే తీసుకునే అల్పాహారం రోజంతా శరీరానికి అవసరమైన శక్తిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు సమృద్ధిగా ఉండే బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవడం వల్ల ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉండటంతోపాటు కండరాల ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. అయితే బిజీ జీవితంలో చాలామంది అల్పాహారాన్ని వదిలేయడం లేదా పోషకాలు తక్కువగా ఉండే ఆహారాన్ని ఎంచుకుంటుంటారు. అలాంటి వారికి ముందురోజే సిద్ధం చేసుకునే కాఫీ చియా యోగర్ట్ బౌల్ మంచి ఎంపికగా ఉంటుంది. ఈ రెసిపీలో చియా గింజలు, గ్రీక్ యోగర్ట్, కాఫీ, ఖర్జూరాలు వంటి పోషకాలు అధికంగా ఉండే పదార్థాలను ఉపయోగిస్తారు. ఇవి ప్రోటీన్, ఫైబర్‌తోపాటు శరీరానికి అవసరమైన శక్తిని అందించి ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తాయి. అల్పాహారంగా మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన డెజర్ట్‌గా కూడా దీన్ని తీసుకోవచ్చు.

ఏమేం కావాలి..ఈ రెసిపీ తయారు చేయడానికి కాఫీ చియా పుడ్డింగ్ కోసం 2 టేబుల్ స్పూన్ల (20 గ్రాములు) చియా గింజలు, 1 టీస్పూన్ ఇన్‌స్టంట్ బ్లాక్ కాఫీ లేదా కప్పుచినో



పౌడర్, 2 నిండుగా టేబుల్ స్పూన్ల (90 గ్రాములు) హై ప్రోటీన్ గ్రీక్ యోగర్ట్ అవసరం. క్యారమలైజ్డ్ ఖర్జూరాల కోసం 1 టేబుల్ స్పూన్ (10 గ్రాములు) తేనె, 1 టీస్పూన్ వెన్న, గింజలు తీసిన 2 ఖర్జూరాలు తీసుకోవాలి. అలాగే యోగర్ట్ బౌల్ కోసం 4 నిండుగా టేబుల్ స్పూన్ల (180 గ్రాములు) హై ప్రోటీన్ గ్రీక్ యోగర్ట్, ముందుగా సిద్ధం చేసిన 1 టేబుల్ స్పూన్ కాఫీ చియా పుడ్డింగ్, క్యారమలైజ్డ్ ఖర్జూరాలు, 10 గ్రాముల డార్క్ చాక్లెట్ తురుము సిద్ధంగా ఉంచుకోవాలి. ముందుగా ఒక చిన్న గిన్నెలో చియా గింజలు, ఇన్‌స్టంట్ కాఫీ పొడి, రెండు టేబుల్ స్పూన్ల గ్రీక్ యోగర్ట్ వేసి బాగా కలపాలి. కాఫీ పూర్తిగా కలిసేలా చేసి, మూతపెట్టి కనీసం రెండు గంటలు లేదా రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచాలి. దీంతో చియా గింజలు విస్తరించి పుడ్డింగ్‌లా తయారవుతాయి. ఎలా చేయాలి..తర్వాత ఒక నాన్‌స్టిక్ పాన్‌లో తేనె, వెన్న వేసి వేడి చేయాలి. అందులో గింజలు తీసిన ఖర్జూరాలను వేసి సుమారు ఐదు నిమిషాలు రెండు వైపులా తిప్పుతూ వేయించాలి. అవి మెత్తగా మారి తేనె పాకం పూతలా పట్టే వరకు ఉడికించాలి. ఇప్పుడు ఒక సర్వింగ్ బౌల్‌లో మిగిలిన గ్రీక్ యోగర్ట్ వేసి, దానిపై ఒక టేబుల్ స్పూన్ కాఫీ చియా పుడ్డింగ్‌ను వేసి స్వల్పంగా కలపాలి. అనంతరం వేడిగా ఉన్న క్యారమలైజ్డ్ ఖర్జూరాలను యోగర్ట్‌పై అమర్చి, పై నుంచి డార్క్ చాక్లెట్ తురుము చల్లాలి. ఖర్జూరాల వేడి వల్ల చాక్లెట్ కొద్దిగా కరిగి మరింత రుచిని అందిస్తుంది. ఈ కాఫీ చియా యోగర్ట్ బౌల్‌ను ఉదయం అల్పాహారంగా, సాయంత్రం ఆరోగ్యకరమైన స్నాక్‌గా లేదా తీపి తినాలనిపించినప్పుడు పోషకవిలువలతో కూడిన డెజర్ట్‌గా ఆస్వాదించవచ్చు.

# రామచంద్రపురంలో ఘనంగా 'మాంగళ్య షాపింగ్ మాల్' ప్రారంభం

- ముఖ్య అతిథిగా విచ్చేసిన సినీ నటి రాశీ ఖన్నా





**రామచంద్రపురం, జూలై 12:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం, రామచంద్రపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'మాంగళ్య షాపింగ్ మాల్' ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ టాలీవుడ్ సినీ నటి రాశీ ఖన్నా ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలనతో షోరూమ్‌ను ప్రారంభించారు.భారీగా తరలివచ్చిన అభిమానులు సినీ తార రాశీ ఖన్నాను చూసేందుకు, నూతన మాల్‌ను సందర్శించేందుకు స్థానిక ప్రజలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. షాపింగ్ మాల్ నిర్వాహకులు రాశీ ఖన్నాకు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్‌లతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. వీరు నూతన మాల్‌ను సందర్శించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు నాణ్యమైన వస్త్రాలు: రాశీ ఖన్నాఈ సందర్భంగా సినీ నటి రాశీ ఖన్నా మాట్లాడుతూ.. రామచంద్రపురం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మాంగళ్య సంస్థ తన 30వ షోరూంను ఇక్కడ ప్రారంభించడం సంతోషదాయకమని అన్నారు. అన్ని రకాల ఆధునిక వస్త్ర శ్రేణులు ఒకే చోట లభించడం ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని, ఈ మాల్ వ్యాపారపరంగా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అన్ని వర్గాలకు అందుబాటులో ధరలు: కాసం నమఃశివాయమాంగళ్య ప్రొప్రైటర్ కాసం నమఃశివాయ మాట్లాడుతూ.. "రామచంద్రపురం పరిసర ప్రాంత ప్రజల నమ్మకమే మాకు పెట్టుబడి. రాబోయే పండగలు, శుభకార్యాలకు సరిపోయే సరికొత్త కలెక్షన్స్‌ను హోల్‌సేల్ ధరలకే అందిస్తున్నాం. వంద రూపాయల నుంచి 4 లక్షల రూపాయల వరకు నాణ్యమైన వస్త్రాలను అందుబాటులో ఉంచాం. నాణ్యతతో కూడిన వస్త్రాలను అందించడమే మా ప్రథమ ప్రాధాన్యత" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ వ్యాపారవేత్తలు, స్థానిక నాయకులు, షాపింగ్ మాల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్లు

- బిఎల్ఓల వద్ద దరఖాస్తులను పరిశీలించిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు



**?చేగుంట, జూలై 12** చేగుంట పట్టణ కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం నూతన ఓటరు నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బిఎల్ఓ అధికారులు నిర్వహిస్తున్న దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియను ట్రైనింగ్ కలెక్టర్ మహమ్మద్ అహ్మద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్, సిద్దిపేట ట్రైనింగ్ కలెక్టర్లు, చేగుంట గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఉప సర్పంచ్ రఫీ, వార్డ్ సభ్యులు, స్థానిక అధికారులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్కామ్‌ల ప్రభుత్వం పోయి సంక్షేమ రాజ్యం రావాలి: మాజీ మంత్రి హరీష్‌రావు









**పటాన్‌చెరు జూలై 12** కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతోందని, రాబోయే రోజుల్లో మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమ ప్రభుత్వం రావడం ఖాయమని రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు జోస్యం చెప్పారు. పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు, ఓటర్ల జాబితా పరిశీలన (ఎస్ఐఆర్) సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**అప్రమత్తంగా ఉండాలి:**

ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, దేశంలోని పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియతో ఓట్లు తారుమారై ఎన్నికల ఫలితాలు మారాయని గుర్తు చేశారు. కాబట్టి కార్యకర్తలు, ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహులు ఎస్ఐఆర్ ప్రక్రియను చాలా సీరియస్‌గా తీసుకోవాలని, బూత్ స్థాయి ఏజెంట్లన) సమర్థవంతంగా వినియోగించుకోవాలని హెచ్చరించారు. లేనిపక్షంలో నష్టపోయేది మనమేనని స్పష్టం చేశారు.

**రేవంత్ సర్కార్‌పై విమర్శల వర్షం:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై హరీష్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 30 వేల కోట్ల విలువైన భూములను విక్రయించింది. కళ్యాణలక్ష్మి వంటి సంక్షేమ పథకాలను పక్కన పెట్టి, అందాల పోటీలు, విదేశీ కార్యక్రమాలకు వందల కోట్లు ఖర్చు చేస్తున్నారు. కమిషన్లు వచ్చే పనులకు డబ్బులు ఉంటాయి కానీ, పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాలకు మాత్రం నిధులు లేవు" అని విమర్శించారు. రాహుల్ గాంధీకి డబ్బులు పంపడానికి, పక్క రాష్ట్రాల్లో ప్రచారాల కోసం ఖర్చు చేయడానికి డబ్బు, పేదల కోసం ఎందుకు లేదని ప్రశ్నించారు.

**నిర్లక్ష్యానికి నిదర్శనం:**

సిగాచి ప్రమాదంలో 54 మంది మరణించినా, బాధితులకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా సాయం చేయలేదని, కంపెనీ యాజమాన్యమే పరిహారం ఇచ్చిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నేటికీ ప్రారంభించకపోవడం ప్రభుత్వం చేతకానితనానికి నిదర్శనమని మండిపడ్డారు. పటాన్‌చెరులో ఐటీ పార్కు కోసం కేటాయించిన భూమిని కూడా అమ్మేశారని, ఔరంగజేబు తరహాలో భూములపై పన్నులు వేసే ఆలోచనలో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మెదక్‌లో క్లీన్ స్వీప్:**

పటాన్‌చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ కంచుకోట అని, మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాలను గెలుచుకుని తెలంగాణకే ఆదర్శంగా నిలిచారని హరీష్‌రావు కొనియాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడిని, గుడిలో లింగాన్ని మింగేలా తయారైందని, ప్రజలు దీన్ని గమనిస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలోని పదికి పది స్థానాలను బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని, సీట్లు పెరిగినా కూడా గెలిచేది మనమేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ 117 స్థానాలు గెలుస్తామని అంటున్నారని, వారి లెక్క ప్రకారం చూస్తే పది లోపు సీట్లకే పరిమితం అవుతారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో రెండు లక్షల సభ్యత్వ నమోదు చేసి కేసీఆర్‌కు బహుమతిగా ఇస్తామని, ప్రతి ఓటును కాపాడుకునేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ సభలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలందరిలో ఐకమత్యాన్ని పెంచాలి.చర్చి ప్రార్ధనలో చేగుంట ఉపసర్పంచ్ మొహమ్మద్ రఫీ

- సమృద్ధిగా వర్షాలు కురిపించి రైతులను ఆదుకోవాలి,చర్చి ప్రార్ధనల్లో ఉపసర్పంచ్ రఫీ




**చేగుంట, జూలై 12** చేగుంట పట్టణ కేంద్రంలోని స్థానిక చర్చిలో ఆదివారం ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చర్చి వేదికపై నుండి మాట్లాడుతూ వర్షాలు లేక రైతులు అల్లాడిపోతున్నారని, మన తప్పిదాలను క్షమించి సమృద్ధిగా వర్షాలు కురిపించాలని దేవుడిని వేడుకున్నారు. శత్రువుల నుండి, నరదిష్టి నుండి కాపాడి ప్రజలందరిలో ఐకమత్యాన్ని పెంచాలని, భారతదేశంలో సుఖసంతోషాలు వర్ధిల్లేలా దీవించాలని ప్రార్థించారు. అలాగే సమాజంలో యువతకు మంచి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాలని, కుటుంబాలలో పెళ్లిళ్లు కావాల్సిన వారికి, సంతానం లేని వారికి దేవుడి ఆశీస్సులు అందాలని ఆకాంక్షించారు. అనంతరం పాస్టర్ ఉపసర్పంచ్ రఫీకి బైబిల్ గ్రంథాన్ని శిరస్సుపై ఉంచి ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చర్చి ప్రతినిధులు, క్రైస్తవ సోదరులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫ్లైఓవర్ల కింద విద్యుత్ ఉప కేంద్రాల ఏర్పాటు - హైదరాబాద్‌లో నిర్మించేందుకు సన్నాహాలు



**హైదరాబాద్:** వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్?లో భూములకు ఏ మేరకు ధరలు పలుకుతున్నాయో ఇటీవల సర్కారు వేలం ద్వారా స్పష్టమవుతోంది. రూ.వందల కోట్ల విలువైన స్థలాలను ప్రైవేట్ భూ యజమానులు మల్టీ పర్పస్ కోసం వినియోగించే పద్ధతులనే ప్రభుత్వం కూడా పాటించాలని యోచిస్తోంది. దీని కోసం నగర వ్యాప్తంగా నిర్మించిన భారీ ఫ్లైఓవర్ల కింది ప్రదేశాలను ఎంచుకుంది. పలు ప్రాంతాల్లో వీటి కింద విద్యుత్ ఉప కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.పది ప్రాంతాల్లో సబ్?స్టేషన్ల ఏర్పాటు : ఇప్పటివరకు నగరంలోని ఫ్లైఓవర్ల కింద పూల మొక్కలు పెంచడం, చిన్నారులకు ఆటస్థలాలు, వాహనాల పార్కింగ్ చేయడం కోసం కేటాయించడం చూశాం. ఇకపై ఆ స్థలాల్లో 33/11 విద్యుత్ ఉపకేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. నగరం అంతటా వివిధ ఫ్లైఓవర్ల కింద పది వరకు సబ్‌స్టేషన్లను నిర్మించేందుకు దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ (టీజీఎస్?పీడీసీఎల్) ప్రణాళికలు రూపొందించింది. మొదట మూడు ప్రాంతాల్లో నిర్మాణం ప్రారంభం కానుంది. ఇందుకోసం ఫ్లైఓవర్ల కింద అనువైన స్థలాలను ఇప్పటికే అధికారులు గుర్తించారు.మిగితా వాటి కోసం సన్నాహాలు : డిమాండ్‌కు అనుగుణంగా ముందుగా కొండాపూర్ ఫ్లైఓవర్ కింద 2 నుంచి 3 పిల్లర్ల మధ్య ఒక సబ్‌స్టేషన్‌ను, అలాగే అదే వరసలో 59 నుంచి 61 మధ్య పిల్లర్ల మధ్యలో మరొక సబ్‌స్టేషన్‌ను నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. నల్లగండ్లలో నిర్మించేందుకు మంజూరు చేసిన సబ్‌స్టేషన్‌ను ఇప్పుడు గచ్చిబౌలి ఫ్లైఓవర్ కింద ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. మరో ఏడు సబ్‌స్టేషన్ల కోసం స్థలాలను గుర్తించే పనిలో ఇంజినీర్లు ప్రస్తుతం ఆపరేషన్స్ సర్కిల్ అధికారులతో కలిసి పనిచేస్తున్నారు.భద్రత సంగతి ఏమిటి? : వీటిని ఇండోర్ సబ్‌స్టేషన్ల తరహాలోనే నిర్మించనున్నారు. అలాగే వీటిలో 12.5 మెగా వోల్ట్? ఆంపియర్ (ఎంవీఏ) నుంచి 16 ఎంవీఏ సామర్థ్యం గల పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తారు. ఒక్కో సబ్‌స్టేషన్ నిర్మాణానికి అంచనా వ్యయం రూ.7 కోట్ల నుంచి రూ.8 కోట్ల వరకు ఖర్చు కావొచ్చని అధికారులు చెబుతున్నారు. అయితే, రహదారి మధ్యలో ప్రజలకు అత్యంత సమీపంలో ఏర్పాటు కానున్న వీటి నుంచి భద్రత గురించి కూడా ఓ అధికారి వివరించారు. ప్రస్తుతం అన్ని అవసరమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, డ్రై టైప్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలా లేక ఆయిల్ నింపిన వెట్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలా అనే దానిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వి. శివాజీ తెలిపారు.

# పటాన్‌చెరు రాజకీయాల్లో దూకుడు పెంచిన హర్ష.. మాజీ మంత్రి హరీష్ రావుకు ఘన స్వాగతం!






**పటాన్‌చెరు, జూలై 12:** పటాన్‌చెరు నియోజకవర్గంలో నేడు జరిగిన ఓటర్ల నమోదు కార్యక్రమం రాజకీయంగా అత్యంత కీలక ఘట్టంగా మారింది. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, తెల్లాపూర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు హర్ష తనదైన ముద్ర వేశారు.

**హర్ష దూకుడు – రాజకీయ వర్గాల్లో చర్చ:**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు గారికి ఘన స్వాగతం పలకడంలో హర్ష చూపిన చొరవ స్థానికంగా చర్చనీయాంశమైంది. కేవలం సాధారణ స్వాగతం మాత్రమే కాకుండా, రాజకీయ వ్యూహ చతురతతో ఆయన వ్యవహరించిన తీరు బిఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది.

**సవాల్‌కు మేము సిద్ధం – మీరు సిద్ధమా?**

ఈ కార్యక్రమం వద్ద ఏర్పాటు చేసిన కటౌట్లు మరియు ఫ్లెక్సీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా, "సవాళ్లకు మేము సిద్ధం.. మీరు సిద్ధమా?" అంటూ హర్ష ఇచ్చిన పిలుపు ప్రత్యర్థులకు గట్టి సందేశాన్ని పంపినట్లయింది. బలమైన నాయకత్వ లక్షణాలు, పార్టీ పట్ల అంకితభావం, మరియు కార్యకర్తలను కలుపుకునిపోయే గుణం ఉన్న హర్ష , ఈ ప్రదర్శన ద్వారా నియోజకవర్గంలో తన స్థాయిని మరింత పెంచుకున్నారు.

**నాయకత్వ పటిమ:**

నియోజకవర్గంలోని ప్రజా సమస్యలపై నిరంతరం గళం ఎత్తుతూ, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో హర్ష పోషిస్తున్న పాత్ర అభిన ందనీయం. హరీష్ రావు గారి సమక్షంలో హర్ష ప్రదర్శించిన ఈ నాయకత్వ పటిమ, పటాన్‌చెరు బిఆర్ఎస్ రాజకీయాల్లో రాబోయే రోజుల్లో ఆయన కీలక పాత్ర పోషించనున్నారనే సంకేతాలను స్పష్టం చేస్తోంది.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో కార్యకర్తలు, హర్ష ఉత్సాహంగా పాల్గొన్నారు.

హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక
సోమవారం,
జూలై 13, 2026



# టీమిండియా బౌలర్లను ఉతికేసిన బ్రూక్,బట్లర్




: ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదో ఆఖరి టీ20 మ్యాచ్‌లో భారత బౌలర్లకు ఇంగ్లీష్ బ్యాటర్లు చుక్కలు చూపించారు. సౌతాంప్టన్‌లోని ది రోజ్ బౌల్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఓపెనర్ జోస్ బట్లర్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. భారత బౌలర్లపై సిక్సర్లు, ఫోర్లతో దండయాత్ర చేశాడు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు పెద్దగా ప్రభావం చూపని బట్లర్.. కీలకమైన ఆఖరి మ్యాచ్‌లో మాత్రం విశ్వరూపం చూపించారు. టాస్ గెలిచి మొదట ఫీల్డింగ్ ఎంచుకున్న భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నిర్ణయాన్ని తలకిందులు చేస్తూ ఇంగ్లండ్ బ్యాటర్లు మొదటి నుంచే బౌండరీల వేట సాగించారు.టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌కు ప్రారంభంలోనే ఓపెనర్ ఫిల్ సాల్ట్ (6) వికెట్ పడగొట్టి ప్రసిద్ధ్ కృష్ణ మంచి బ్రేక్‌త్రూ ఇచ్చాడు. సాల్ట్ ఇచ్చిన క్యాచ్‌ను సూర్యాన్ష్ షెడ్గే అద్భుతంగా అందుకున్నాడు. అయితే ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ హ్యారీ బ్రూక్‌తో కలిసి జోస్ బట్లర్ ఇన్నింగ్స్‌ను పూర్తిగా మార్చేశాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు ఏకంగా 233 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ క్రమంలోనే బట్లర్ కేవలం 51 బంతుల్లోనే తన సెంచరీ మార్కును అందుకున్నాడు. అవుట్ అయ్యే సమయానికి బట్లర్ 64 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సర్ల సాయంతో 131 పరుగుల విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. మరోవైపు కెప్టెన్ హ్యారీ బ్రూక్ కూడా కేవలం 19 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని భారత్‌కు కోలుకోలేని దెబ్బ తీశాడు. మొత్తంగా తాను ఈ మ్యాచులో 95 పరుగులు సాధించి సెంచరీ మిస్ చేసుకున్నాడు.భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ మాత్రమే 4 ఓవర్లలో 33 రన్స్ ఇచ్చి కొంతవరకు కట్టడి చేయగలిగాడు. మిగిలిన బౌలర్లందరినీ ఇంగ్లండ్ బ్యాటర్లు బెంబేలెత్తించారు. అక్షర్ పటేల్ వేసిన ఓ ఓవర్లో బ్రూక్ రెండు సిక్సర్లు, ఒక ఫోర్‌తో 25 పరుగులు రాబట్టగా.. సూర్యాన్ష్ షెడ్గే ఓవర్లో 24 పరుగులు వచ్చాయి. అయితే ఇన్నింగ్స్ 19వ ఓవర్ వేసిన శివమ్ దూబే ఓవర్ మ్యాచ్‌లోనే అత్యంత ఆసక్తికరంగా మారింది. ఆ ఓవర్లో 6, 6, 4, ఔ, ఔ, 6 చొప్పున ఏకంగా 22 పరుగులు వచ్చాయి. కాకపోతే, ఇదే ఓవర్లో దూబే సెంచరీ హీరో జోస్ బట్లర్‌ను శ్రేయస్ అయ్యర్ క్యాచ్ ద్వారా అవుట్ చేయడమే కాకుండా.. ఆ తర్వాతి బంతికే జాకబ్ బెథెల్‌ను డకౌట్‌గా వెనక్కి పంపడం విశేషం.ఈ మ్యాచ్‌లో భారత ఫీల్డింగ్ వైఫల్యాలు మరోసారి స్పష్టంగా కనిపించాయి. ప్రిన్స్ యాదవ్ వేసిన ఇన్నింగ్స్ 6వ ఓవర్లో శివమ్ దూబే అత్యంత సులువైన క్యాచ్‌ను వదిలేసి హ్యారీ బ్రూక్‌కు లైఫ్ ఇచ్చాడు. ఆ తర్వాత బట్లర్ ఇచ్చిన క్యాచ్‌ను సూర్యాన్ష్ షెడ్గే కూడా నేలపాలు చేశాడు. ఈ అందివచ్చిన అవకాశాలను వాడుకున్న ఇంగ్లండ్ బ్యాటర్లు చివరకు నిర్ణీత 20 ఓవర్లు ముగిసేసరికి 3 వికెట్ల నష్టానికి 257 పరుగుల భారీ స్కోరును బోర్డుపై ఉంచారు. ఒకవేళ భారత్ ఈ మ్యాచ్‌లో విజయం సాధించి పరువు నిలుపుకోవాలంటే టీమిండియా బ్యాటర్లు కూడా ఇదే రేంజ్‌లో భారీ హిట్టింగ్‌తో విరుచుకుపడా ల్సి ఉంటుంది.

# బట్లర్, బ్రూక్ విధ్వంసం- ఐదో టీ20లోనూ భారత్ ఓటమి




ఇంగ్లాండ్‌తో ఐదో టీ20లోనూ టీమ్ఇండియా తీరు మారలేదు. ఈ మ్యాచ్?లో కూడా భారత్ ఓడిపోయింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 258 పరుగుల భారీ ఛేదనలో ఓవర్లన్నీ ఆడిన 8 వికెట్లు కోల్పోయి 201 రన్స్? మాత్రమే చేసింది. ఫలితంగా 56 పరుగుల తేడాతో ఇంగ్లాండ్ విజయం సాధించింది. ఛేజింగ్?లో ఇషాన్ కిషన్ (56), తిలక్ వర్మ (53) మాత్రమే చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడారు. బ్యాటర్లు మరోసారి విఫలమయ్యారు. ఇంగ్లాండ్ బౌలర్లలో శామ్ కరన్ 3, ఆదిల్ రషీద్ 2, ఆర్చర్, టంగ్, డాసన్ తలో 1 వికెట్ పడగొట్టారు.తాజా విజయంతో ఇంగ్లాండ్ సొంత గడ్డపై ఐదు మ్యాచ్?ల టీ20 సిరీస్?ను 4- 0తో దక్కించుకుంది. తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అవ్వగా, ఆ తర్వాత వరుసగా జరిగిన నాలుగు టీ20ల్లో ఆతిథ్య ఇంగ్లాండ్ నెగ్గింది. అలాగే 2026 టీ20 వరల్డ్?కప్ తర్వాత భారత్ వరుసగా రెండో టీ20 సిరీస్? కోల్పోవడం గమనార్హం. పొట్టి కప్పు ఫైనల్ తర్వాత టీమ్ఇండియా ఆడిన ఏడు టీ20ల్లో ఏ అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 257 పరుగుల భారీ స్కోర్ చేసింది. జాస్ బట్లర్ (131), హ్యారీ బ్రూక్ (95 నాటౌట్) చెలరేగిపోయారు భారత బౌలర్లలో శివమ్ దూబే 2, ప్రసిద్ధ్ కృష్ణ 1 వికెట్ దక్కించుకున్నారు.

# లండన్ వేటకు కింగ్ కోహ్లీ రెడీ




ఐపీఎల్ 2026 సీజన్ ముగింపు దశలో గాయపడి క్రికెట్ అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేసిన రికార్డుల రారాజు విరాట్ కోహ్లీ, తాజాగా బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరిగిన కీలకమైన ఫిట్‌నెస్ పరీక్షలో విజయం సాధించాడు. దీంతో వచ్చే నెలలో ఇంగ్లాండ్ గడ్డపై జరగబోయే వన్డే సిరీస్‌లో అతడు బరిలోకి దిగడం ఖాయమైంది.అభిమానుల్లో జోష్.. గాయం నుంచి కోలుకున్న రారాజు..రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఐపీఎల్ ఆడుతున్న సమయంలో విరాట్ కోహ్లీకి తొడకండరాల గాయం (హ్యామ్‌స్ట్రింగ్) అయింది. ఈ గాయం కారణంగానే అతడు ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన వన్డే సిరీస్‌కు కూడా దూరమయ్యాడు. అయితే, ఇంగ్లాండ్ టూర్ కోసం ప్రకటించిన 15 మంది సభ్యుల భారత జట్టులో కోహ్లీ పేరును చేర్చినప్పటికీ, అతడి ఎంపిక అనేది ఫిట్‌నెస్ నిరూపించుకోవడంపైనే ఆధారపడి ఉంటుందని బోర్డు స్పష్టం చేసింది. తాజాగా సోమవారం జరిగిన ఈ ఫిట్‌నెస్ పరీక్షను కింగ్ కోహ్లీ విజయవంతంగా పూర్తి చేయడంతో సెలెక్టర్లతో పాటు కోట్లాది మంది అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.మూడో నంబర్‌లో కింగ్ రీఎంట్రీ.. మారనున్న సమీకరణాలు.విరాట్ కోహ్లీ ఫిట్‌నెస్ సాధించడంతో ఇంగ్లాండ్ వన్డే సిరీస్‌లో భారత టాప్ ఆర్డర్ అత్యంత పటిష్టంగా మారనుంది. భారత క్రికెట్ బోర్డు వర్గాల సమాచారం ప్రకారం.. ఇంగ్లాండ్‌పై టాప్ ఆర్డర్‌లో ఎటువంటి ప్రయోగాలు ఉండవు. కెప్టెన్ శుబ్‌మన్ గిల్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మలు ఓపెనర్లుగా ఇన్నింగ్స్ ప్రారంభిస్తుండగా, విరాట్ కోహ్లీ తన సంప్రదాయ మూడో స్థానంలో బ్యాటింగ్‌కు రానున్నాడు. కోహ్లీ జట్టులోకి రావడంతో, గత సిరీస్‌లో అతడి స్థానంలో ఆడి శతకం బాదిన యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు ఈ సిరీస్‌లో చోటు దక్కలేదు.15 వేల పరుగుల మైలురాయిపై కన్ను..!ఈ ఇంగ్లాండ్ వన్డే సిరీస్ విరాట్ కోహ్లీ కెరీర్‌లో మరో అద్భుతమైన మైలురాయికి వేదిక కానుంది. వన్డే క్రికెట్ చరిత్రలో 15,000 పరుగుల మార్కును అందుకోవడానికి కోహ్లీ కేవలం 203 పరుగుల దూరంలో ఉన్నాడు. ప్రస్తుతమున్న ఫామ్ ప్రకారం మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లోనే కింగ్ కోహ్లీ ఈ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. జూలై 14

# ఆషాడంలో బంగారం ధర పెరుగుతుందా? తగ్గుతుందా..?



ఆషాడ మాసం ప్రారంభం కానుంది. ప్రస్తుతం బంగారం, వెండి ధరలు ఊగిసలాడుతున్నాయి. గతంలో పరుగులు పెట్టిన బంగారం, వెండి ధరలు క్రమంగా దిగి వస్తున్నాయి. అయితే గత నాలుగైదు రోజుల నుంచి బంగారం, వెండి ధరలు పెద్దగా దిగడం లేదు.. పెద్దగా తగ్గడం లేదు. స్వల్ప మార్పులతో కొనసగుతున్నాయి. తాజాగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది. అయితే నిన్న ఒక్క రోజు బంగారం ధర రూ.500 వరకు తగ్గుముఖం పట్టింది. అదే వెండి ధర రూ.500 వరకు తగ్గింది. తాజాగా జూలై 12 దేశంలోని ప్రధాన నగరాల్లో ధరల వివరాలు తెలుసుకుందాం. .హైదరరాబాద్ -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.విజయవాడ -24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.ఢిల్లీ-24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,480 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,450 వద్ద కొనసాగుతోంది.ముంబై -24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.చెన్నై -24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,45,090 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,33,000 వద్ద కొనసాగుతోంది.బెంగళూరు -24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.కోల్‌కతా -24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.కేరళ -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.ఇక వెండి విషయానికొస్తే.. హైదరాబాద్, చెన్నై, చెన్నైలలో కిలో వెండి ధర రూ.2,40,000 వద్ద కొనసాగుతుండగా, ఢిల్లీ, ముంబై, బెంగళూరు సహా ఇతర నగరాల్లో రూ.2,35,000 వద్ద ట్రేడవుతోంది. వెండి ధర నిన్న ఒక్క రోజే 5000 రూపాయల వరకు దిగి వచ్చింది.సాధారణంగా లోకల్ సెంటిమెంట్ ఆధారంగా చూసినట్లయితే బంగారం ధరలు ఆషాడంలో తగ్గుతాయని చాలామంది భావిస్తూ ఉంటారు. దీనికి ఒక ప్రధానమైన కారణం ఉంది ఎందుకంటే ఆషాడమాసంలో పెళ్లిళ్లు శు భకార్యాలు జరగవు. ముఖ్యంగా ఆషాడ మాసంలో బంగారు ఆభరణాల షాపింగ్ కూడా చేసేందుకు చాలా మంది ఆసక్తి చూపించరు. దీన్ని దృష్టిలో ఉంచుకొని బంగారు దుకాణాల

# పీఎఫ్ వడ్డీ అకౌంట్లోకి వచ్చేసింది.





ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు కేంద్రం గుడ్ న్యూస్ తెలిపింది. పీఎఫ్ వడ్డీ జమ చేయడం ప్రారంభించింది. ఇప్పటికే చాలామంది ఖాతాల్లోకి వడ్డీ నగదు వచ్చేసింది. జూలై 15 లోపు అందరి ఖాతాల్లో జమ చేయనున్నట్లు ఈపీఎఫ్ఓ వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరానికి 8.25 శాతం వడ్డీ ప్రకటించింది. ఇప్పుడు దాని ప్రకారం జమ చేస్తోంది. సుమారు రూ.1.44 లక్షల కోట్లకు పైగా వార్షిక వడ్డీని ఆటోమేటిక్‌గా ప్రాసెస్ చేసి, ఆ తర్వాత ఫీల్డ్ అథారిటీలచే ధృవీకరించి సభ్యుల ఖాతాలకు పీఎఫ్ సంస్థ జమ చేస్తోంది. అయితే మీకు వడ్డీ పడిందా.. లేదా అనేది ఎలా చెక్ చేసుకోవాలో చూద్దాం.యూఏఎన్ పోర్టల్ ద్వారా ఎలా చెక్ చేసుకోవాలి..నెంబర్, పాస్‌వర్డ్, క్యాప్చా ఉపయోగించి సైన్ ఇన్ చేయండి-మీ ఆధార్ లింక్డ్ ఫోన్ నంబర్‌కు వచ్చిన ఓటీపీని నమోదు చేయండి.
-సంబంధిత కంపెనీ ×ఐని ఎంచుకోండి.
-“పాస్‌బుక్‌ను వీక్షించండి” పై క్లిక్ చేయండి
పడిందనేది చెక్ చేసుకోవచ్చుఉమాంగ్ యాప్ ద్వారా చెక్ చేసుకోవడం ఎలా..-గూగుల్ ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ నుండి ఉమాంగ్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి-ఆ తర్వాత యాప్‌ను తెరిచి సెర్చ్‌లో జూఫీూ అని సెర్చ్ చేయండి
-ఈపీఎఫ్‌వో సేవలను ఎంచుకోండి
-అనంతరం పాస్‌బుక్ ఆప్షన్‌పై క్లిక్ చేయండి
- నెంబర్ ఎంటర్ చేసి మొబైల్‌కు పంపిన ఓటీపీని నమోదు చేసింది-అనంతరం యజమాని ఖాతాను ఎంచుకోండి-అక్కడ పీఎఫ్ బ్యాలెన్స్‌లో వడ్డీని చెక్ చేసుకోవచ్చుమిస్డ్ కాల్ నంబర్ ద్వారా తెలుసుకోవడం ఎలా..
-మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుండి 9966044425 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వండి-రెండు రింగుల తర్వాత కాల్ ఆటోమేటిక్‌గా డిస్‌కనెక్ట్ అవుతుంది

# లోన్లు తీసుకునేవారికి ఆర్బీఐ సడెన్ షాక్.. అమల్లోకి రానున్న కఠిన రూల్స్..




మీ క్రెడిట్ స్కోర్ 730 కంటే తక్కువగా ఉందా..? అయితే మీకు లోన్లు రావడం ఇక కష్టం కావొచ్చు. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కఠిన నిబంధనలను అమల్లోకి తీస్నుకురానుంది. ఎక్స్‌పెక్టెడ్ క్రెడిట్ లాస్ పేరుతో కొత్త రూల్స్‌ను ఆర్బీఐ ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచిఈ కొత్త నిబంధనలను అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త నియమాలతో 730 కంటే సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న వారికి రుణాలు ఇచ్చే విషయంలో బ్యాంకులకు మరింత కఠి నిబంధనలు విధించారు. దీంతో క్రెడిట్ హిస్టరీ సరిగ్గా లేకపోయినా, తక్కువగా ఉన్నా రుణ దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే ప్రమాదం తక్కువగా ఉంటుంది.సిబిల్ తక్కువుంటే రుణం కష్టమేఎక్స్‌పెక్టెడ్ క్రెడిట్ లాస్ (జుజూ) డైరెక్షన్-2026 ఫ్రేమ్‌వర్క్‌ను ఆర్బీఐ వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి తీసుకురానుంది. ఇది బ్యాంకింగ్ రంగంలో ఒక కీలకమైన సంస్కరణగా చెప్పవచ్చు. ఈ సంస్కరణల ప్రకారం 730 కంటే తక్కువ సిబిల్ స్కోర్ ఉన్నవారు రుణాలు పొందే విషయంలో కఠినమైన పరిశీలనను ఎదుర్కొంటారు. అధిక వడ్డీ రేట్లు, అదనపు పూచీకత్తు సమర్పించడం వంటి సమస్యలు రావొచ్చు. దేశంలోని రుణ దరఖాస్తుదారులలో 62 శాతం మంది ఈ వర్గంలో ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రస్తుత వ్యవస్థ ప్రకారం బ్యాంకులు రుణ డిఫాల్ట్‌లు జరిగిన తర్వాతే స్పందిస్తున్నాయి. కొత్త నిబంధనల ప్రకారం బ్యాంకులు భవిష్యత్ డేటాను ఉపయోగించి రుణగ్రహీత రిస్క్‌ను నిరంతరం అంచనా వేస్తాయి. ఈఎంఐ ఆలస్యంగా చేయడం, అస్థిరమైన ఆదాయ సరళి, క్రెడిట్ వినియోగంలో ఆకస్మిక పెరుగుదల వంటి వాటిని పరిగణలోకి తీసుకుని పూర్తిగా రుణ దరఖాస్తులు తిరస్కరించవచ్చు.రానున్న రోజుల్లో కష్టమే
కొత్త రూల్స్ వల్ల 730 కంటే ఎక్కువ సిబిల్ స్కోర్ ఉన్న సుమారు 7 కోట్ల ప్రీమియం కస్టమర్లకు బ్యాంకులు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయి. వీరికి బహుమతులు అందించడంతో పాటు పోటీతత్వంతో కూడిన ఆర్థిక ఉత్పత్తుల పూర్తి శ్రేణితో సేవలు అందిస్తారు. మిగతా అందరికీ రుణం అందటం కష్టంగా మారవచ్చు. అయితే సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులు, స్టెప్-అప్ లోన్ ఉత్పత్తులు, సూక్ష్మ రుణ మార్గాలు వంటి వాటిని తక్కువ క్రెడిట్ స్కోర్ ఉన్నవారి కోసం అందుబాటులో ఉంచను న్నారు. ప్రతిని పరిగణలోకి తీసుకుని పూర్తిగా రుణ దరఖాస్తులు తిరస్కరించవచ్చు.రానున్న రోజుల్లో కష్టమేకొత్త రూల్స్ వల్ల 730 కరస్తుతం బ్యాంకులు సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్నా తమకు నమ్మకమైన కస్టమర్‌గా ఎక్కువ కాలం పాటు కొనసాగుతుంటే రుణాలు చేస్తున్నాయి. కానీ రానున్న రోజుల్లో ఈ విధా నంలో రుణాలు పొందటం కష్టం కావొచ్చు. ఆర్బీఐ నియమాలు అందుకు అనుమతించవు.



## ఉదయం లేవగానే ముఖానికి ఉమ్మి రాస్తా..

సినీరంగంలో హీరోహీరోయిన్స్ తమ లుక్స్, ఫిట్నెస్ పై ఎంతో శ్రద్ధ తీసుకుంటారు. ముఖ్యంగా సీనియర్ తారలు ఇప్పుడు వర్కవుట్స్ పై ఫోకస్ పెట్టారు. ఇదిలా ఉంటే.. సినిమా ఇండస్ట్రీలో మోస్ట్ గ్లామరస్ అండ్ ఫ్లాలెస్ స్కిన్ ఉన్న హీరోయిన్లలో మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ఒకరు. తెలుగులో ఈ అమ్మడుకు ఉన్న క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. నార్త్ నుంచి సౌత్ వరకు దాదాపు అందరు అగ్ర హీరోల సరసన నటించిన ఈ ముద్దుగుమ్మ... ఇప్పుడు ఓటీటీల్లో ఎక్కువగా వెబ్ సిరీస్ చేస్తుంది. అంతేకాకుండా అటు యాడ్స్ ద్వారా బిజీగా ఉంటుంది. అయితే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి దశాబ్దాలు దాటిన ఈ అమ్మడు అందం ఏమాత్రం తగ్గడం లేదు. ఇప్పటికీ కుర్ర భామలకు పోటీగా ఫిట్నెస్, లుక్స్ మెయింటైన్ చేస్తుది. అయితే ఈ అమ్మడు అందం వెనుక ఉన్న రహస్యం ఏంటా అని అభిమానులు ఎప్పుడూ ఆరా తీస్తూనే ఉంటారు. అయితే తాజాగా తమన్నా తన స్కిన్ కేర్ రొటీన్‌కు సంబంధించి రివీల్ చేసిన ఒక ఇంట్రెస్టింగ్ అండ్ షాకింగ్ న్యూస్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది.ముఖంపై వచ్చే పింపుల్స్ (మొటిమలు), మచ్చలను తగ్గించుకోవడానికి తమన్నా ఎవరూ ఊహించని ఒక వింత చిట్కాను పాటిస్తుందట. అదేంటంటే.. ఆమె తన ముఖ రక్షణ కోసం సొంత లాలాజలాన్ని (ఝఖ్రీఇఝ) ఫేస్‌పై అప్లై చేస్తుందట! వినడానికి కొంచెం వింతగా ఉన్నా ఇది నిజం. సహజంగా ఉదయాన్నే నిద్ర లేవగానే నోట్లో ఉండే లాలాజలంలో ఎన్నో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయని నమ్ముతారు. ముఖంపై మొటిమలు ప్రారంభ దశలో ఉన్నప్పుడు, రాత్రి పడుకునే ముందు లేదా ఉదయాన్నే లాలాజలాన్ని ఆ పింపుల్స్‌పై రాస్తే అవి త్వరగా తగ్గిపోతాయని కొందరి అభిప్రాయం. ఇప్పుడు తమన్నా కూడా ఇదే ప్రాచీన, సహజసిద్ధమైన పద్ధతిని ఫాలో అవుతూ తన చర్మాన్ని మొటిమల బారి నుంచి కాపాడుకుంటున్నట్లు సమాచారం.సాధారణంగా సెలబ్రిటీలు అనగానే వేలకు వేలు ఖరీదు చేసే బ్యూటీ ప్రొడక్ట్స్, కెమికల్ ట్రీట్‌మెంట్స్

## జానకమ్మ చివరి కోరిక అదే..




లెజెండరీ గాయని ఎస్. జానకి గారి మృతితో సినీరంగంలో విషాదచాయలు అలుముకున్నాయి. కొన్నిరోజుల క్రితం ఆమె కోడుకును కోల్పోయారు. దీంతో తీవ్ర మానసిక క్షోభకు గురయ్యారు. మరోవైపు వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆమె.. శనివారం సాయంత్రం మైసూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఉండగా గుండెపోటు వచ్చింది. దీంతో తుదిశ్వాస విడిచారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఎస్ జానకి గారు మాట్లాడుతూ... తన జీవితంలోని వివిధ కోణాలను, వ్యక్తిగత నమ్మకాలను, ఆధ్యాత్మిక అన్వేషణను, సంగీత ప్రపంచంపై తన లోతైన ఆలోచనలను పంచుకున్నారు. ఆమె కట్టు, బొట్టు విషయంలో తీసుకున్న నిర్ణయాలపై ప్రశ్నించగా, తన ప్రియమైన వ్యక్తిని కోల్పోయిన తర్వాత రంగు చీరలు, జరీతో కూడిన వస్త్రాలు ధరించడం మానేసినట్లు తెలిపారు. అప్పటి నుండి కేవలం తెలుపు రంగు వస్త్రాలనే ధరిస్తున్నట్లు, సిల్క్ చీరలు కూడా కట్టడం లేదని చెప్పారు. అలాగే, గతంలో తాను పెద్ద బొట్టు పెట్టుకునేదాన్నని, దానికి ఒక విలువ ఉండేదని, అయితే ప్రస్తుతం బొట్టు పెట్టుకోవడానికి ఇష్టపడటం లేదని, తను లేనప్పుడు దానికి విలువ లేదని ఆమె భావిస్తున్నారని వివరించారు.జానకి గారికి ఈ వయసులో ఉన్న కోరికల గురించి అడగగా, తనకు ఏ కోరికలు లేవని, నిండైన జీవితాన్ని చూశానని తెలిపారు. అయితే, "నేను ఎవరు?" అని తెలుసుకోవాలనే ఆకాంక్ష మాత్రమే తనకు మిగిలిందని ఆమె స్పష్టం చేశారు. ప్రతి మనిషి తెలుసుకోవాల్సింది ఇదేనని, మనం ఈ దేహం కాదని, మనలో ఉండే పరమాత్మను తెలుసుకోవాలని ఆమె తెలిపారు. ఈ దేహం ఒక కారణంతో వస్తుందని, కానీ నిజమైన మన అస్తిత్వం పరమాత్మలోనే ఉందని ఆమె విశ్వసించారు. ఈ జ్ఞానం లభిస్తే ఇంక జీవించాల్సిన అవసరం ఉండదని, అది తెలిసే వరకు ఈ దేహాన్ని కాపాడమని ప్రార్థించాలన్నారు. ఈ ఆధ్యాత్మిక ప్రయాణాన్ని ఆలస్యం చేయకుండా ప్రతి మనిషి



## క్షణ క్షణం ఉత్కంఠ.. జనాలు తెగ చూస్తున్న సైకలాజికల్ థ్రిల్లర్..

ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఒక యాక్షన్ థ్రిల్లర్ డ్రామా తెగ వైరలవుతుంది. ఆ సినిమా పేరు అనలి. ఈ మూవీ ప్రస్తుతం ట్రెండింగ్‌లో నిలుస్తోంది. ఒక తల్లి తన బిడ్డను రక్షించుకోవడానికి పడే తపన, చేసే పోరాటమే ఈ సినిమా ముఖ్య కథాంశం. థ్రిల్లర్ జోనర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులకు ఈ చిత్రం ఒక విభిన్నమైన అనుభూతిని అందిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఈ కథ సాగుతుంది.'జాన్సి' అనే ఒక సామాన్యమైన మహిళ, ఆమె ఎనిమిదేళ్ల చిన్నారి ఒక ఊహించని ప్రమాదకరమైన పరిస్థితిలో చిక్కుకుంటారు. ఒక భయంకరమైన రాత్రి వేళ ముగ్గురు క్రూరమైన వ్యక్తులు వారిని వేటాడుతుంటారు. ఆ ముగ్గురు హంతకుల బారి నుంచి తన బిడ్డను కాపాడుకోవడానికి ఆ తల్లి ఎలాంటి సాహసాలు చేసింది? తన తెలివితేటలు, మనోధైర్యంతో ఆ రాత్రిని ఎలా దాటగలిగింది? అనేదే సినిమా. సింథియా లూర్దే (జఎత్‌ఫ్రఋ రాశీబతీఎవ) ప్రధాన పాత్ర అయిన జాన్సిగా అద్భుతమైన నటనను కనబరిచారు. ఒకవైపు భయం, మరోవైపు బిడ్డను రక్షించుకోవాలనే పట్టుదలను ఆమె తన నటనతో పండించారు.'జాన్సి' అనే ఒక సామాన్యమైన మహిళ, ఆమె ఎనిమిదేళ్ల చిన్నారి ఒక ఊహించని ప్రమాదకరమైన పరిస్థితిలో చిక్కుకుంటారు. ఒక భయంకరమైన రాత్రి వేళ ముగ్గురు క్రూరమైన వ్యక్తులు వారిని వేటాడుతుంటారు. ఆ ముగ్గురు హంతకుల బారి నుంచి తన బిడ్డను కాపాడుకోవడానికి ఆ తల్లి ఎలాంటి సాహసాలు చేసింది? తన తెలివితేటలు, మనోధైర్యంతో ఆ రాత్రిని ఎలా దాటగలిగింది? అనేదే సినిమా. సింథియా లూర్దే (జఎత్‌ఫ్రఋ రాశీబతీఎవ) ప్రధాన పాత్ర అయిన జాన్సిగా అద్భుతమైన నటనను కనబరిచారు. ఒకవైపు భయం, మరోవైపు బిడ్డను రక్షించుకోవాలనే పట్టుదలను ఆమె తన నటనతో పండించారు.నెగెటివ్ పాత్రల్లో కబీర్ దుహాన్ సింగ్, శక్తి వాసు (రాఘ్మనోస్ట్రఅ ఋంబ) తమ నటనతో మెప్పించారు. దినేష్ దేనా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుంది. సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కథకు మరింత బలాన్ని చేకూర్చాయి. సర్వైవల్ థ్రిల్లర్ సినిమాలకు ఉండే క్రేజ్ దృష్ట్యా, ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఈ మూవీ మంచి వీక్షక ఆదరణను సొంతం చేసుకుంది. హిందీ, తమిళ వెర్షన్లతో పాటు దక్షిణాది ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ ప్రస్తుతం టాప్ ట్రెండింగ్ సినిమాల్లో ఒకటిగా నిలిచిందినెగెటివ్ పాత్రల్లో కబీర్ దుహాన్ సింగ్, శక్తి వాసు (రాఘ్మనోస్ట్రఅ ఋంబ) తమ నటనతో మెప్పించారు. దినేష్ దేనా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుంది. సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కథకు మరింత బలాన్ని చేకూర్చాయి. సర్వైవల్ థ్రిల్లర్ సినిమాలకు ఉండే క్రేజ్ దృష్ట్యా, ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఈ మూవీ మంచి వీక్షక ఆదరణను సొంతం చేసుకుంది. హిందీ, తమిళ వెర్షన్లతో పాటు దక్షిణాది ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ ప్రస్తుతం టాప్ ట్రెండింగ్ సినిమాల్లో ఒకటిగా నిలిచింది

## లెనిన్?లో భాగ్యశ్రీ అక్క పాత్రలో నటించిన ఈ అమ్మాయి ఎవరో తెలుసా..



అక్కినేని అఖిల్ హీరోగా వచ్చిన లేటెస్ట్ మూవీ 'లెనిన్' బాక్సాఫీస్ వద్ద థియేటర్లలో సూపర్ రన్ అవుతోంది. ఈ సినిమాలో అఖిల్ పర్ఫార్మెన్స్, హీరోయిన్‌గా భాగ్యశ్రీ భోర్సే నటన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. మొదటి రోజే ఈ చిత్రం రూ.16.7 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి బాక్సాఫీస్ వద్ద దుమ్మురేపుతుంది. ఇక ఇప్పుడు శనివారం, ఆదివారాల్లో ఈ మూవీ కలెక్షన్స్ మరింత పెరిగే ఛాన్స్ ఉందని అంటున్నారు సినీవిశ్లేషకుల. చాలా కాలం తర్వాత అఖిల్ ఖాతాలో మొదటి సారి సాలిడ్ హిట్ పడింది. శనివారం ఈ మూవీ సక్సెస్ మీట్ నిర్వహించింది చిత్రయూనిట్. అయితే, ఈ సినిమాలో హీరోయిన్ భాగ్యశ్రీ కంటే ఎక్కువగా అందరి దృష్టిని ఆకర్షిస్తూ, కథను ఊహించని మలుపులు తిప్పిన ఒక కీలక పాత్ర ఉంది. అదే హీరోయిన్ అక్క 'వైదేహి' క్యారెక్టర్!సినిమా చూసి థియేటర్ల నుంచి బయటకు వస్తున్న ఆడియన్స్ అంతా.. ఆ వైదేహి పాత్రలో నటించిన అమ్మాయి ఎవరబ్బా అని గూగుల్‌లో తెగ వెతికేస్తున్నారు. ఎందుకంటే ఆ క్యారెక్టర్‌తో సినిమాలో వచ్చే రెండు పెద్ద ట్విస్ట్‌లు ప్రేక్షకులను షాక్‌కు గురిచేస్తున్నాయి. దీంతో ఈ అమ్మడు గురించి తెలుసుకోవడానికి తెగ ప్రయత్నిస్తున్నారు మేకర్స్. ఇంతకీ ఈ వైదేహి పాత్రలో నటించిన బ్యూటీ ఎవరో తెలుసా. ఆమె మరెవరో కాదు.. పక్కా తెలుగమ్మాయి శ్రావణి కృష్ణవేణి రెడ్డి గుంతబిల్లు. శ్రావణి కెరీర్ తొలినాళ్లలో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ, పలు షార్ట్ ఫిలిమ్స్ ద్వారా తన టాలెంట్ నిరూపించుకుంది. ఒకవైపు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూనే, సినిమాపై ఉన్న ప్యాషన్‌తో ఆడిషన్స్ ఇస్తూ అవకాశాల కోసం ప్రయత్నించింది. ఈ క్రమంలోనే గతేడాది విడుదలైన 'లవ్ రెడ్డి' సినిమాలో హీరోయిన్‌గా నటించి, తన ఎమోషనల్ యాక్టింగ్‌తో విమర్శకుల ప్రశంసలు అందుకుంది.ఇప్పుడు 'లెనిన్' సినిమాలో కేవలం హీరోయిన్ అక్కగానే కాకుండా, కథను మలుపు తిప్పే అత్యంత ప్రాధాన్యత ఉన్న పాత్రలో అద్భుతంగా నటించి మెప్పించింది. ఈ సినిమాతో పాటు ప్రస్తుతం కిరణ్ అబ్బవరం నిర్మిస్తున్న 'గువ్వల చెరువు ఘాట్'

## 50 ఏళ్ల వయసులోనూ పాతికేళ్ల కుర్రాడిలా..



షూటింగ్స్ లేనప్పుడు ఆయన రోజువారీ జీవితం ఎలా ఉంటుంది, ఆయన ఫిట్‌నెస్ వెనుక ఉన్న రహస్యాలు ఏమిటో ఒక ఇంటర్వ్యూలో ఆయనే స్వయంగా పంచుకున్నారు. సుమంత్ తనకు ఉదయం వేళలంటే చాలా ఇష్టమని, తాను 'మార్నింగ్ పర్సన్' అని చెప్పారు. షూటింగ్ లేని రోజుల్లో ఉదయం 6:30 నుండి 7:30 గంటల మధ్యలో నిద్ర లేస్తారు. నిద్ర లేవగానే ఆయన చేసే మొదటి పని తనకోసం తానే స్వయంగా రెండు కప్పుల టీ తయారు చేసుకోవడం. ఆ టీలో పాలు, చక్కెర చాలా తక్కువగా ఉండేలా చూసుకుంటారు.టీ కప్పుతో తన ఇంటి తోటలోకి వెళ్లి, ఎలాంటి ఆలోచనలు లేకుండా ప్రశాంతంగా మొక్కలను, ఆకులను చూస్తూ దాదాపు రెండు గంటల సమయం గడుపుతారు. కోవిడ్ లాక్‌డౌన్ సమయం నుండి ఆయనకు ఈ గార్డెనింగ్ హాబీగా మారిందని, ఇది తన తాతగారైన అక్కినేని నాగేశ్వరరావు గారి నుండి వచ్చి ఉండవచ్చని సుమంత్ గుర్తుచేసుకున్నారు.టీ కప్పుతో తన ఇంటి తోటలోకి వెళ్లి, ఎలాంటి ఆలోచనలు లేకుండా ప్రశాంతంగా మొక్కలను, ఆకులను చూస్తూ దాదాపు రెండు గంటల సమయం గడుపుతారు. కోవిడ్ లాక్‌డౌన్ సమయం నుండి ఆయనకు ఈ గార్డెనింగ్ హాబీగా మారిందని, ఇది తన తాతగారైన అక్కినేని నాగేశ్వరరావు గారి నుండి వచ్చి ఉండవచ్చని సుమంత్ గుర్తుచేసుకున్నారు.ఉదయం ప్రశాంతత తర్వాత సుమంత్ ప్రతిరోజూ క్రమం తప్పకుండా రెండు గంటల పాటు జిమ్‌లో వర్కవుట్ చేస్తారు. ఈ వర్కవుట్ సమయంలో బోర్ కొట్టకుండా వెయిట్స్ లిఫ్ట్ చేస్తూనే ఏదైనా సినిమా, షో లేదా పాడ్‌కాస్ట్ వినడం ఆయనకు అలవాటు. ఇక ఆహారం విషయానికి వస్తే, సుమంత్ హోమ్ ఫుడ్ (ఇంటి వంట) తినడానికే ఇష్టపడతారు.ఉదయం ప్రశాంతత తర్వాత సుమంత్ ప్రతిరోజూ క్రమం తప్పకుండా రెండు గంటల పాటు జిమ్‌లో వర్కవుట్ చేస్తారు. ఈ వర్కవుట్ సమయంలో బోర్ కొట్టకుండా వెయిట్స్ లిఫ్ట్ చేస్తూనే ఏదైనా సినిమా, షో లేదా పాడ్‌కాస్ట్ వినడం ఆయనకు అలవాటు. ఇక ఆహారం

## అయ్యగారే నెంబర్ వన్

అక్కినేని అఖిల్ ప్రధాన పాత్రలో నటించిన లేటేస్ట్ మూవీ లెనిన్. డైరెక్టర్ మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో అఖిల్ సరసన భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా నటించింది. శుక్రవారం జూలై 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ మూవీ ఉదయం నుంచే పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది. ఈ క్రేజీ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ సినిమాను చూసేందుకు అడియన్స్ తెగ ఆసక్తి చూపిస్తున్నారు. ఇక మొదటి రోజే ఈ సినిమాకు ఊహించని స్థాయిలో కలెక్షన్స్ వచ్చాయి. తాజాగా ఈ మూవీ బాక్సాఫీస్ లెక్కలు అధికారికంగా ప్రకటించారు మేకర్స్. సినిమాకు వస్తున్న రెస్పాన్స్ గురించి చెబుతూ.. చిత్ర నిర్మాణ సంస్థ లెనిన్ మూవీ వరల్డ్ వైడ్ కలెక్షన్స్ అధికారిక పోస్టర్ రిలీజ్ చేసింది.లెనిన్ సినిమా మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.16.7 కోట్ల గ్రాస్ వసూళ్లు రాబట్టింది. అఖిల్ కెరీర్ లోనే ఎంట్రీ ఇచ్చి పదేళ్లు పూర్తైనా ఇప్పటివరకు సరైన హిట్టు పడలదనే వెలితిని ఈ సినిమా తుడిచేసింది. సినిమా ప్రారంభం నుంచే అఖిల్ పర్ఫార్మెన్స్, స్క్రీన్ ప్లే ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఈ చిత్రానికి జూనియర్ ఎన్టీఆర్ వాయిస్ ఓవర్, ఇంటర్వెల్ ట్విస్టులు ప్రేక్షకులను ఆద్యంతం మెప్పిస్తున్నాయి. ఇక ఇప్పుడు రెండవ శనివారం, ఆదివారం కావడంతో ఈ సినిమా వసూళ్లు మరింత పెరగడం ఖాయమని తెలుస్తోంది. ముఖ్యంగా ఈచిత్రానికి ప్రధాన బలం స్క్రీన్ ప్లే అని సినీ విశ్లేషకులు అంటున్నారు. పక్కా మాస్ ఎలిమెంట్స్, స్క్రీన్ ప్లేతో విమర్శకులను మెప్పించాడు డైరెక్టర్ మురళీ కిషోర్ అబ్బూరి. ప్రస్తుతం ఈ మూవీ థియేటర్లలో దూసుకుపోతుంది.





Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com